


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 10-04-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## గుంటూరు జిల్లాలో గోవిషాదం

- 56 ఆవులు మృతి
- పురుగుల మందు అవశేషాలే ఆవుల మృతికి కారణమా?
- 10 లక్షలకు పైగా నష్టమని పెంపంకందారుని ఆవేదన



గురజాల: గుంటూరు జిల్లా గురజాల మండలం దైదాలో విషాదం చోటు చేసుకుంది. పొలంలో మేత మేస్తూ 56 ఆవులు మృతి చెందాయి. తరువాయి 7లో

## పోరుబాట వీడేదిలేదు

- హెూదాతోపాటు విభజన హామీలూ అమలు చేయాలి
- ప్రత్యేక బస్సులో రాజ్‌ఘాట్‌కు చేరుకున్నారు
- రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టేలా కేంద్రం వ్యవహరిస్తోంది
- గాంధీ సమాధి వద్ద తెదేపా ఎంపీల శాంతియుత నిరసన



దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వడంతో పాటు విభజన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పోరుబాట పట్టిన తెలుగుదేశం పార్టీ ఎంపీలు ఆందోళన మరింత తీవ్రం చేశారు. ఆదివారం ప్రధానమంత్రి నివాసం ముట్టడికి యత్నించి తరువాయి 7లో

## ఎంపీల పోరాటంపై బాబు ప్రశంసలు



- జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించాం
- నియోజకవర్గాల వారీగా సైకిల్ యాత్రలు నిర్వహించాలి
- రెండు, మూడు రోజుల్లో బస్సు యాత్ర
- నేడు అధికార ప్రతినిధులతో భేటీ

అమరావతి: ప్రత్యేక హెూదా సాధన కోసం కార్యచరణను రూపొందించే పనిలో పడ్డారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీపీ వ్యూహ కమిటీ సోమవారం సమావేశమైంది. మంగళవారం మధ్యాహ్నం పార్టీ అధికార ప్రతినిధులతో భేటీ అవ్వాలని నిర్ణయించారు. హెూదా పోరులో భాగంగా మేధావులతోను, తరువాయి 7లో

## చిల్లిగవ్వైనా ఇవ్వరు

- మోదీ మాయలో చంద్రబాబు, జగన్
- ప్రజా సమస్యపట్ల అంకితభావం లేదు
- సీపీఐ నేత నారాయణ



కడప: ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్ నాలుగేళ్లుగా మోదీ తరువాయి 7లో

## పోలవరం ప్రాజెక్టు సగం పూర్తి

సీఎంకు అధికారుల వివరణ

పురోగతిపై వర్చువల్ ఇన్‌స్పెక్షన్

అమరావతి: పోలవరం సహా ప్రాధాన్య ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్ట్ పనుల పురోగతిపై వర్చువల్ ఇన్‌స్పెక్షన్ చేశారు. ఇప్పటి వరకు 52.10% పోలవరం ప్రాజెక్టు పూర్తి అయినట్లు తరువాయి 7లో



## విమర్శలు మాని పోరాటానికి కలిసి రండి

రాష్ట్రం నుండి ఢిల్లీ వరకు పోరాటం - భాజపాతో రాష్ట్రానికి అన్ని విధాలా అన్యాయం

ఎంపీలను అన్యాయంగా అరెస్టు చేశారు - మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: రాష్ట్రానికి న్యాయం కోసం పోరాడుతున్న తెలుగుదేశం పార్టీపై విమర్శలు మాని పోరాటానికి కలిసి రావాలని భాజపా రాష్ట్ర నేతలకు మంత్రి గంటా శ్రీనివాసరావు హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో అనుభవం ఉన్న నాయకుడని, అందువల్లనే తరువాయి 7లో

## పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి చుక్కెదురు...!

- ఎన్నికల ప్రక్రియలో తలదూర్చబోం
- తేల్చిచెప్పిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లో జరగనున్న పంచాయతీ ఎన్నికలపై బీజేపీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. రాష్ట్రంలో జరిగే ఎన్నికల ప్రక్రియలో తలదూర్చబోమని స్పష్టం చేసింది. ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయకుండా త ృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకుంటున్నారనీ... దీనిపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని బీజేపీ తన పిటిషన్‌లో కోరింది. నామినేషన్ల గడువును పొడిగించడంతో పాటు... పంచాయితీ ఎన్నికల్లో సీఆర్‌పీఎఫ్ దళాలను మోహరించేలా కేంద్రానికి మార్గదర్శకాలు జారీ చేయాలని అభ్యర్థించింది. అయితే ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోబోమంటూ సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. మే1 నుంచి 5 వరకు మూడు దశల్లో పశ్చిమ బెంగాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. మే 8న ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు.

సాధారణంగా పంచాయతీ ఎన్నికలు రాష్ట్ర తరువాయి 7లో

## లోయలో పడిన బస్సు

### 26 మంది చిన్నారుల సహా మరో ముగ్గురి మృతి



కాంగ్రా: హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ పాఠశాల బస్సు లోయలో పడిపోవడంతో 26 మంది చిన్నారుల సహా మరో ముగ్గురు మృతి చెందారు. దాదాపు 40 మంది గాయపడ్డారు. కాంగ్రా జిల్లాలోని నుర్పుర్‌లోని ఓ పాఠశాల బస్సు 60 మంది విద్యార్థులతో వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. నూర్‌పూర్ - చంబా రహదారిపై ప్రయాణిస్తున్న బస్సు గుర్చాల్ గ్రామానికి సమీపంలో ఒక్కసారిగా అదుపుతప్పి పక్కనే ఉన్న 100 అడుగుల లోతున్న లోయలో పడిపోయింది. సమాచారం అందుకున్న అధికారులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. జాతీయ విపత్తు స్పందనా దళాన్ని రంగంలోకి దింపారు. బస్సులో చిక్కుకున్న విద్యార్థులను వెలికి తీశారు. అప్పటికే కొందరు తరువాయి 7లో

## పాదయాత్రలో హోదా ప్రతిధ్వని



- దుగ్గిరాల వద్ద జగన్ వెంటఅశేషజనవాహిని
- హోదాతోనే మా భవిత అంటూ నినదించిన యువత..
- ప్రతిపక్ష నేత పోరాటానికి మద్దతు వెల్లువ
- జననేత అడుగులో అడుగేస్తూ కదంతొక్కిన వైనం
- నాలుగేళ్లుగా కష్టాలేనంటూ వాపోయిన జనం
- చర్చి ఆస్తులు టీడీపీ నేతలు కాజేశారంటూ ఫిర్యాదు
- అందరికీ ధైర్యం చెబుతూ ముందుకు సాగిన జగన్

దుగ్గిరాలః ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ప్రత్యేక హోదా నినాదంతో హోరెత్తుతోంది. ప్రతి గుండె హోదా నినాదంతో ప్రతిధ్వనిస్తోంది. విద్యార్థి, యువజన, ఉద్యోగ, శ్రామిక, కర్షక, కార్మిక లోకం యావత్తు హోదాయే మా విధానం, నినాదం అని గర్జిస్తోంది. ప్రత్యేక హోదా కోసం వైఎస్ జగన్ చేపట్టిన ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు సంఘీభావం తెలుపుతున్నారు. అన్నా.. మీ వెంట మేమున్నాం.. అవకాశవాద, విచ్ఛిన్నకర విధానాలను చీల్చిచెండాడండి.. ప్రత్యేక హోదా సాధించే వరకు పట్టు వీడొద్దు అంటున్నారు. ప్రజా సంకల్ప యాత్ర 131వ రోజు ఆదివారం గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం దాటి మధ్యాహ్నానికి మంగళగిరి నియోజకవర్గంలో ప్రవేశించింది. సోమవారం ఉదయం తెనాలి పట్టణ శివార్ల నుంచి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున జననేతకు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో మహిళలు తిలకం దిద్ది హారతి పట్టారు. అన్నా.. మా ఊళ్లోకి రండి అంటూ అడుగడుగునా అభిమానంతో అడ్డుపడ్డారు. మంగళగిరి నియోజకవర్గం చింతలపూడి వద్ద వేలాది మంది జనం జగన్‌కు ఘన స్వాగతం పలికారు. దుగ్గిరాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అదే సమయంలో నాలుగేళ్ల చంద్రబాబు పాలనలో పడిన కష్టనష్టాలను, కన్నీటి గాథలను విన్నవించారు.

**బాబు ఇంతగా మాయల మరాఠీ అనుకోలేదు**

అనేక మంది విద్యార్థినీ విద్యార్థులు జగన్‌ను కలిసి ప్రత్యేక హోదా నినాదాన్ని వినిపించారు. చంద్రబాబు ఇంత మాయల మరాఠీ అనుకోలేదన్నా.. ఆయన సుదీర్ఘ అనుభవం మమ్మల్ని మాయ చేసి ఓట్లు వేయించుకోవడానికి పనికి వచ్చింది.. మా కడుపు కొడతారని ఊహించలేకపోయామన్నా.. అని వారు విస్మయం వ్యక్తం చేశారు. పూటకో మాట, రోజుకో అబద్ధం చెబుతూ ప్రత్యేక హోదాను నట్టేట ముంచారన్నా అని మండిపడ్డారు. అడ్డగోలు అవినీతి, అధికార దుర్వినియోగంతో హోదా పోరుకు చంద్రబాబు వెనకడుగు వేశారని ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ప్రజా క్షేత్రంలో తమ పోరును అడ్డుకునే తరువాయి 7లో



# ఒకే వేదికపై ప్రత్యేక హెూదాకు పోరాడుదాం




**ఆమ్ ఆద్మీ పిలుపు**

విజయనగరం: ఒకే వేదికపై అన్ని పార్టీలు కలిసి ప్రత్యేక హెూదా కోసం పోరాడాల్సిన అవసరముందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి కె.దయానంద్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రత్యేక హెూదా పోరాటం..రెండు పార్టీల మధ్య పోరును తలపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. సోమవారం కలక్టర్ కార్యాలయం ఆవరణలో గాంధీ విగ్రహం ముందు పార్టీ శ్రేణులతో ఆయన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా దగా చేసిందని అయితే దాని మెడలు వంచి మనం ప్రత్యేక హెూదా సాధించాలంటే రాజకీయప్రయోజనాలతో పోరాటం చేయటం సాధ్యం కాదని, అంతా ఒక వేదికపై కలిసి పోరుకు సిద్ధం కావాలని ఆయన కోరారు. చిత్తశుద్ధితో చేసిన పోరాటానికి ఫలితం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కన్వీనర్ పి.ప్రతాప్‌వర్మ, యువజన కార్యదర్శి రొబ్బి లోవరాజు, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మి అప్పలరాజు దొర, నియోజకవర్గ కన్వీనర్ టి.కోటేశ్వరరావు, పి.సురేష్, బి.శ్రీనివాసపాత్రుడు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ ఆందోళనకు తమ మద్దతును జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు యడ్ల ఆదిరాజు,ప్రభుత్వ హేర్ వెహికల్స్ సంఘ అధ్యక్షులు మద్దతు పలికారు.

# ప్రసిద్ధ వైణికురాలు మండా మాణిక్యం మృతి



విజయనగరం: ఆమె దేశం గర్వించదగ్గ వైణికురాలు. ఎందరో ఆమె శిష్యరికంలో సంగీత ప్రావీణ్యులుగా వినుతికెక్కారు. కేవలం సంగీతం పట్ల మమకారంతో ఆమె జీవితాంతం సంగీత సాధన..కచేరీలతో ఎందరో జిజ్ఞాసువులను అలరించారు. ఆమె పేరు మండామాణిక్యం(80). సోమవారం స్థానిక గుమ్చీ దగ్గర తమ స్వగృహంలో..కన్నుమూసారు. 1938 ఆగష్టు 15వ తేదీన ఆమె ఒడిసా రాష్ట్రం గుణుపూర్‌లో జన్మించారు. సంగీతంపై మక్కువతో విజయనగరం ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలో తన 8వ యేట ప్రవేశించారు. కేవలం అయిదేళ్ళలో వీణానాదంలో డిప్లమో పొందారు. ఆల్ఇండియా రేడియో విద్వాంసు రాలిగా ప్రఖ్యాతులైయ్యారు. 1965 నుంచి 1995 వరకు విజయనగరం ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలో వీణా అధ్యాపకురాలిగా పనిచేశారు. ఆమె మృతికి కళాశాల అధ్యాపకులు, ఇద్యార్థులు.. ఎందరో కళాకారులు సంతాపం ప్రకటించారు.

# వ్యవసాయ ఆధునిక యంత్రాలపై శిక్షణ



విజయనగరం: వ్యవసాయదారులకు ఇటీవల అందించిన ఆధునిక వ్యవసాయ యంత్రాలు , పరికరాలపై జిల్లాలోని గ్రామీణ యువతకు అవగాహన, శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఏ.టి.ఎం.ఏ.)పదక సంచాలకులు ఎం.ఆశాదేవి అన్నారు. స్థానిక యువజన వసతి గృహంలో సోమవారం శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. జిల్లాలో 30 మందిని ఎంపిక చేశామని, ఈనెల 9నుంచి 14వ తేదీవరకు శిక్షణ ఉంటుందని తదుపరి ధృవీకరణ పత్రాలు ఇస్తామన్నారు. యువత ఆ మేరకు దుకాణాలు పెట్టుకుంటే ఆర్ధికసహాయంకూడా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.టి.ఎం.ఏ. డిప్యూటి డైరక్టర్ బి.మోహనరావు, ఆగ్రోస్ ఆర్.ఎం. కె.మురళీ పాల్గొన్నారు.

## ఈనెల 13 ఐటిడిఎ పాలకవర్గ సమావేశం

ఐటిడిఎ పిఓ డా.జి.లక్ష్మీశ వెల్లడి

విజయనగరం : జిల్లా కలెక్టర్, ఐటిడిఎ అధ్యక్షులు వివేక్ యాదవ్ ఆదేశాల మేరకు ఈనెల 13న మధ్యాహ్నం 2.30 గంటలకు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ పాలకవర్గం సమావేశం నిర్వహిస్తున్నామని ఐటిడిఎ పిఓ డ ఆ. లక్ష్మీశ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

పాలకవర్గం సమావేశంలో మార్పును గమనించి అన్ని శాఖల అధికారులు గిరిమిత్ర సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశానికి ఆయా శాఖలకు సంబంధించిన సమాచారంతో హాజరు కావాలని కోరారు.

## ఈనెల 13 ఐటిడిఎ పాలకవర్గ సమావేశం

విజయనగరం : జిల్లా కలెక్టర్, ఐటిడిఎ అధ్యక్షులు వివేక్ యాదవ్ ఆదేశాల మేరకు ఈనెల 13న మధ్యాహ్నం 2.30 గంటలకు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ పాలకవర్గం సమావేశం నిర్వహిస్తున్నామని ఐటిడిఎ పిఓ డ ఆ .లక్ష్మీశ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

పాలకవర్గం సమావేశంలో మార్పును గమనించి అన్ని శాఖల అధికారులు గిరిమిత్ర సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశానికి ఆయా శాఖలకు సంబంధించిన సమాచారంతో హాజరు కావాలని కోరారు.

# ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు : జిల్లా ఎస్పీ జి. పాలరాజు



విజయనగరం : జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. పాలరాజు సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ వ్యథ విభాగానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 20 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశాలను పరిశీలించి వాటిని పరిష్కరించేందుకు, వాటిపై చర్యలు చేపట్టేందుకు సదరు ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పంపారు. విజయనగరం పట్టణానికి చెందిన న్యాయపతి పద్మజ ఫిర్యాదు చేస్తూ తాను తెలగమచెట్టి నాగమణి అనే ఆమె వద్ద రెండు చిట్స్ వేసినట్లు, సంవత్సరం క్రితం తనకు తెలియకుండా నాగమణి చిట్‌ను వాడుకున్నట్లు, తాను ఎన్నిసార్లు ప్రశ్నించినప్పటికి తనకు డబ్బులను చెల్లించలేనట్లు, రూ.1.25 లక్షలు తనకు బకాయి ఉన్నట్లు, న్యాయం చెయ్యవలసిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఫిర్యాదుపై ప్రైవేటు చిట్స్ చట్టం క్రింద కేసు నమోదు చెయ్యాలని, ఫిర్యాదికి న్యాయం చెయ్యాలని నెల్లిమర్ల ఎస్ఐను ఆదేశించారు. పాచిపెంటకు చెందిన కోటమామిడి కృష్ణ అనే ఆమె ఫిర్యాదు చేస్తూ ప్రభుత్వం అంగన్వాడి భవనాన్ని నిర్మించేందుకు 0.03 సెంట్లు భూమిని మంజూరు చేయగా, సదరు భూమిని తూముల పార్వతీ, ఇద్దరు సదరు స్థలాన్ని ఆక్రమించుకున్నట్లు, ప్రస్తుతం సదరు విషయం సాలూరు కోర్టులో విచారణలో ఉన్నట్లుగా తెలిపి న్యాయం చేయమని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఈ ఫిర్యాదు అంశాలను సివిల్ తగాదాకు చెందినదని, కోర్టులోనే పరిష్కరించు కోవాల్సిందిగా ఫిర్యాదికి సూచించారు. గుర్ల మండలానికి చెందిన బూర సత్యం తన ముగ్గురు కుమారులకు తన ఆస్తిని సమానంగా పంచి వేసినట్లు, తన పోషణ నిమిత్తం వ్యవసాయం చేసేందుకుగాను 70 సెంట్లు భూమిని ఉంచుకున్నట్లు, ఇప్పుడు తన కుమారులు తనను సక్రమంగా చూడడం లేనట్లు, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఫిర్యాది సీనియర్ సిటిజన్ అయినందున, కుమారులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి, ఫిర్యాదికి న్యాయం చేయాలని గుర్ల ఎస్ఐను ఆదేశించారు. ఫిర్యాదుల విభాగానికి వచ్చే ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, వాటిపై తక్షణమే స్పందించాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని జిల్లా ఎస్పీ పాలరాజు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐలు వై.వి.శేషు, రామకృష్ణలు పాల్గొన్నారు.

# ఇ-ఆఫీసు విధానం అమలే లక్ష్యం

జెసి-2 కె.నాగేశ్వరరావు



విజయనగరం : అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇ-ఆఫీసు విధానాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు అన్నారు. మండలస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఫైళ్లను ఇ-ఆఫీసు విధానంలో పంపించాలని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ మీకోసంలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వృద్ధాప్య పించన్లు, భూసమస్యలు, వితంతు పించన్లు, మరుగుదొడ్ల బిల్లులు, ఇళ్ల మంజూరు కోసం వినతులు స్వీకరించారు.

చీపురుపల్లి మండలం గొల్ల ములగాం గ్రామానికి చెందిన పందిరి తౌడు సర్వే నెంబరు 751/8లో ఉన్న ఎరకా నలబై సెంట్లు భూమి, పందిరి సావిత్రి సర్వే నెంబరు 752/80లో ఉన్న ఎకరా ముప్పయి సెంట్లు భూమి దురాక్రమణకు గురౌతుందని, తగిన చర్యలు తీసుకుని తమ భూమిని కాపాడాలని ఫిర్యాదు చేశారు. విజయనగరం పురపాలక సంఘంలోని పూల్‌బాగ్ కాలనీకి చెందిన గోరశ వెంకటలక్ష్మి ఎన్‌టిఆర్ ఇళ్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. విజయనగరం పట్టణానికి చెందిన టి.మాణిక్యం వితంతు పించను మంజూరు చేయాలని, ఐదవ వార్డుకు చెందిన పడగల అప్పారావు వృద్ధాప్య పించనున మంజూరు చేయాలని కోరారు. బొండపల్లి మండలం రాచకిండాం గ్రామానికి చెందిన గుల్లిపల్లి వెంకటరమణ గ్రామంలో ఉన్న సిసి రోడ్లకు ఇరువైపుల మురుగుకాల్వలు నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు.

విజయనగరం పట్టణంలోని బొబ్బాదిపేట మహాలక్ష్మి నగర్ కాలనీకి చెందిన రావాడ శ్రీనివాసరావు తన బాత్‌రూము తొలగించి మురుగుకాలువ నిర్మాణానికి పురపాలక సంఘం చర్యలు చేపట్టిందని బాత్‌రూమ్ తొలగించకుండా మురుగుకాలువ నిర్మించాలని కోరారు. మక్కువ మండలం డి.శిర్లాం గ్రామానికి చెందిన తోట సత్యం నాయుడు తన సర్వే నెంబరు 230/13లో ఉన్న తన భూమి ఆక్రమణకు గురౌతుందని ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. పాచిపెంట మండలం మోసూరు గ్రామానికి చెందిన అధికారి బంగారునాయుడు సర్వే నెంబరు 16/1లో ఉన్న తన జిరాయితీ భూమి మూడు ఎకరాల ఎనబై సెంట్లు భూమి ఆన్‌లైన్‌లో కనబడుట లేదని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. గరివిడి మండల కేంద్రానికి చెందిన వైగాల శ్రీదేవి బాత్ రూము బిల్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. బలిజిపేట మండలం పలగర గ్రామానికి చెందిన తప్పిట సంగమ్మ 2014-15లో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు మొదటి బిల్లు మంజూరైందని, రెండవ బిల్లు, ఫైనల్ బిల్లు మంజూరు కాలేదని, మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. అంతకు ముందు నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్‌కు ఐదు ఫోన్‌కాల్స్ వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ ఆర్ఎస్ రాజ్‌కుమార్, ఉప కలెక్టర్లు ఆర్.శ్రీలత, అనిత, బాలాత్రిపురసుందరి, జిల్లా పరిషత్ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు కె.సునీల్‌రాజ్‌కుమార్, డ్వామా పిడి బి.రాజగోపాలరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఇ ఎన్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జివియంసిలో నీటి సరఫరా ఫిర్యాదులకు అధికారులు, సిబ్బందిని సంప్రదించండి

**- కమిషనర్ హరినారాయణన్**

విశాఖపట్నం : జివియంసికి చెందిన ఒకటవ వార్డు నుండి 28 వార్డులకు చెందిన నీటిసరఫరా ఫిర్యాదులను కార్యనిర్వాహక ఇంజనీర్ ఏ.మహేష్ మొబైల్ నెంబర్: 9951532875, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ యం.ప్రసాద్ మొబైల్ 9912349454, మరియు ఒకటి నుండి ఆరవ వార్డు వరకు అసిస్టెంట్ ఇంజనీర్ యం.సత్యనారాయణ మొబైల్ 7729995948 నంబర్‌కు సంప్రదించాలని కమిషనర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 7,8 వార్డులకు ఏ.ఇ డి.మనోహర్ 8187896447 9 నుండి 14వ వార్డు వరకు ఏ.ఇలు కె.శ్రీనివాస్ 9618155111 మరియు ఏ.ఇ వి.సత్యనారాయణ 9948525297 15వ వార్డుకు ఏ.ఇ వి.సత్యనారాయణ 9948525297 16,17,18 వార్డులకు ఏ.ఇ డి.మనోహర్ 8187896447, 19వ వార్డు నుండి 28వ వార్డు వరకు ఏ.ఇ ఎన్ వెంకటేశ్వరరావు 9912349447, ఫోన్ చేసి త్రాగునీటి సమస్య గురించి తెలియజేయవచ్చునని పేర్కొన్నారు. 29వ వార్డు నుండి 49వ వార్డు వరకు కార్యనిర్వాహక ఇంజనీర్ బి.కేశవరెడ్డి 7729995692 ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ ఏ.శ్రీనివాసరావు, 9948078507 పర్యవేక్షిస్తారు. 29,30,31 వార్డులకు ఏ.ఇ వి.సత్యనారాయాణ ఫోన్ నెంబర్ 9948525297, 32,33 వార్డులకు ఏ.ఇ. కె.శ్రీనివాస్ 9618155111, ఆర్యస్‌ఆర్ గణపతి 9848055126 35,36,37 వార్డులకు ఆర&.యస్.ఆర్ గణపతి 9848055126 - 38వ వార్డు నుండి 43వ వార్డు వరకు ఏ.ఇ పి.గణేష్ 7382286367, 44వ వార్డుకు ఏ.ఇ వి.సత్యనారాయణ 9948525297, 45వ వార్డునుండి 53వ వార్డు వరకు ఏ.ఇ కె.అప్పారావు 9848497464, 54వ వార్డు స్టీల్‌ప్లాంట్, 55,56,57 వార్డులకు ఏ.ఇ టి.రాజు కుమార్ రెడ్డి, 9848497465, 58వ వార్డు ఏ.ఇ సి.హెచ్ మోహన్‌కుమార్ 9849429796, 60,61,62 వార్డులకు ఏ.ఇ కె.అప్పారావు 9848497464, 63,64,65 వార్డులకు ఏ.ఇ సి.హెచ్ మోహన్‌కుమార్ 9849429796, 66,67,68 వార్డులకు (జి.ఇ.ఏ) అర్చనామేరి 8187896438, 69,70,71,72వార్డులకు ఏ.ఇ పి.కేదార్‌నాధ్ 9948525282 లను సంప్రదించాలి. అనకాపల్లికి ఏ.ఇ జి.కనకరాజు 9948525284, భీమిలికి ఏ.ఇ ఇ ఈశ్వరరావు 9912199288 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలి. పర్యవేక్షక ఇంజనీర్ జి.వి.పల్లంరాజు 9912349473 కార్యనిర్వాహక ఇంజనీర్ ఏ.మహేష్ 9951532875, కె.రాజారావు 9951532876 ఫోన్ నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చునని ఆ ప్రకటనలో కోరారు.

# విశిష్ట సేవకుడు... విలక్షణనాయకుడు

## అవనాపు సూరిబాబు వర్ధంతిలో వక్తల నివాళి

విజయనగరం: మాజీ మ్యున్సిపల్ చైర్మెన్ స్వర్గీయ అవనాపు సూరిబాబు రాజకీయనేతగా, వ్యాపారవేత్తగా, ప్రజాసేవకునిగా ఆయన సమాజానికి విశిష్టమైన సేవలందించారని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య , వైకాపా జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను)లు కొనియాడారు.అవనాపు సూరిబాబు 6వ వర్ధంతిని పురష్కరించుకొని సోమవారం పట్టణంలో గల ఆయన నివాసం వద్ద సూరిబాబు కుటుంభ సభ్యులు, అభిమానులు ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భముగా అప్పలనర్సయ్య మాట్లాడుతూ తెలుగుదేశంలో మ్యున్సిపల్ కౌన్సిలరుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన సూరిబాబు అదే సంస్థకు చైర్మెన్‌గా పట్టణ ప్రజలకు విశేషమైన సేవలందించారని అన్నారు. వ్యాపార రంగంలో ఎంతో శ్రమించి ఉన్నత స్థితికి ఎదిగారని అప్పలనర్సయ్య పేర్కొన్నారు. ఆయన అడుగుజాడలలో ఆయన తనయులు నడుచుకోవాలని ఉద్బోధించారు.మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను) మాట్లాడుతూ స్వర్గీయ అవనాపు సూరిబాబు ఉదార స్వబావం కలిగిన వ్యక్తి అని అంచెలంచెలగా ఎదిగి వ్యాపారవేత్తగా, రాజకీయనేతగా, ప్రజల మన్ననలు పొందారని ఆయన తనయులు అవనాపు విక్రమ్, విజయ్‌లు తండ్రి అడుగుజాడలలో నడుచుకుంటూ సూరిబాబు ఆశయ సాధనకు కృషిచేయాలని శ్రీనివాసరావు కోరారు. వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సమయంలో అవనాపు సూరిబాబుగారి కుటుంభమే వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో మూలస్థంబాలుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పిన్నింటి చంద్రమౌళి, పొట్నూరు వెంకటి, పాలవలస చిన్ని, పిలకా శ్రీను, చందక రమణ,శ్రీమతి కలపర్తి లక్ష్మి, దొంతలరమణ,కంది అప్పారావు,మజ్జి



అప్పారావు, బలగం సత్తిబాబు,నడుపూరు రమణ, రెడ్డి వెంకటేష్, కర్రోతు వెంకటరావు,బూడి చంద్రినాయుడు, మహంతి గణపతి, మునీర్, సుంకరినారాయణరావు,తోట మధు,దాడిశ్రీను, దత్తి సోమునాయుడు,కోట్ల ప్రభాకర రెడ్డి, పొన్నాడ కృష్ణ,బొడ్డు అప్పారావు, రౌతు భాస్కరరెడ్డి, మిమ్ము చంటి, పందిరి లక్ష్మణరెడ్డి, పువ్వల వెంకటరావు,పృధ్వి, తాడికొండ నవీన్‌కుమార్,నవాబ్ ఖాన్,కర్రోతు నారాయణ,తాళ్ళపూడి పెంటయ్య, కొణిజేటి శంకరరావు మరియు అవనాపు సూరిబాబు అభిమానులు పాల్గొన్నారు.

**దళిత మైనార్టీ వర్గాలపై దాడులకు నిరసనగా**

# కాంగ్రెస్‌పార్టీ ధర్నా




విజయనగరం : మోదీ బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ సారధ్యంలో దేశవ్యాప్తంగా నిరసనలో భాగంగా సోమవారం స్థానిక బాలాజీ జంక్షన్‌లో గల డా.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యడ్ల ఆదిరాజు మాట్లాడుతూ కేంద్ర భారతీయ జనతాపార్టీ, బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశ వ్యాప్తంగా కుల, మత ఘర్షణల తీవ్రత పెరుగుతుండడం విషాదకర పరిణామంగా కాంగ్రెస్ పార్టీ భావిస్తుందన్నారు. ముఖ్యంగా ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని చోట్ల భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలను కొంతమంది అరాచకశక్తులు ధ్వంసం చేస్తుండడం పట్ల కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తుందన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కులతత్వం రాజ్యమేలుతూ దళితులపై అసూయతో దాడులు, ఆస్తుల విధ్వంసం లాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇదే విధంగా ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో జరిగిన మత ఘర్షణలు మానవత్వాన్ని మంటగలిపే విధంగా వున్నాయన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం విషయంలో ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు దేశంలోని ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల్లో మరింత అభద్రత, ఆందోళన పెరగడానికి దోహదపడిందన్నారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 159 ఫిర్యాదులు



విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 159 ఫిర్యాదులు అందాయి. అదనపుకమిషనర్ జివివియస్ మూర్తి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 159 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 53 ఫిర్యాదులు అందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 32, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 7, ప్రధానఇంజనీరు విభాగానికి సంబంధించి 43, యుసిడి విబాగానికి సంబంధించి 5, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి రెండు, అదనపు కమిషనర్ (జనరల్) విభాగంకు సంబంధించి రెండు, డిఒఎస్ విభాగంకు సంబంధించి రెండు, యుసిడి విభాగంకు సంబంధించి 13, వెటర్నరీ విభాగంకు సంబంధించి ఒకటి, అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విభాగంకు సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 28, ఇతరులకు సంబంధించి 28 పిర్యాదులు అందాయి.

# డయల్ యువర్ కమిషనర్‌కు 24 ఫిర్యాదులు

విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 24 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి ఒకటి, రెండవ జోన్‌కు సంబంధించి మూడు, మూడవ జోన్‌కు సంబంధించి ఐదు, నాలుగవ జోన్‌కు సంబంధించి నాలుగు, ఐదవ జోన్‌కు సంబంధించి మూడు, ఆరవ జోన్‌కు సంబంధించి రెండు, భీమిలి జోన్‌కు సంబంధించి ఒకటి, ఇతరులకు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి.

సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# దళితతేజం పేరుతో దళితులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



విశాఖపట్నం : తెలుగుదేశం ప్రభుత్వం దళితతేజం-తెలుగుదేశం పేరుతో నిర్వహిస్తున్న సభలు తమ ప్రభుత్వ ప్రచార ఆర్భాటాలకు తప్ప దళితులకు ఒరిగేదేమి లేదని సిపియం విశాఖ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రచారోద్యమంగా దళితతేజం పేర నిర్వహిస్తున్న సభల వల్ల దళితులకు ఎటువంటి ఉపయోగం లేదు. దళితులు ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమౌతున్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఖాళీగా వున్న బ్యాక్‌లాగ్ పోస్టులు నేటికీ భర్తీచేయకుండా యువతను మోసం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తే దానిపై కనీసం స్పందించని చంద్రబాబు దళితతేజం సభలు నిర్వహించడమంటే మరోసారి దళితులను మోసం చేయడమే.

దళితులు తరతరాల నుండి సాగుచేసుకుంటున్న అసైన్డ్ భూములను ఆక్రమించికొని వారిపై దాడులు చేస్తున్న పెత్తదార్లుపై రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదు. తాజాగా విశాఖ జిల్లా కె.కోటపాడు మండలం కె.సంతపాలెంలో ఎన్నో ఏళ్ళుగా తమ భూముల్లో జీడిమామిడి తోటలు వేసుకొని జీవిస్తున్నారు. పంట చేతికి వచ్చేసరికి వాటిని కోసుకోవడానికి వెళ్తే పెత్తందార్లు ఆ భూముల్లో కాలుపెడితే చంపేస్తామని బెదిరించి ఆక్రమించుకున్నారు. ఇది మచ్చుకుమాత్రమే ఇలాంటి ఘటనలు అనేకంగావున్నాయి. ఎన్టీఆర్ గృహకల్పన పేరుతో దళితులకు కేటాయించిన ఇళ్ళు నేటికీ మంజూరు చేయకుండా జన్మభూమి కమిటీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. దళితులకు అనేక గ్రామాల్లో నేటికీ శ్మశానవాటికలు లేక అనేక యిబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో, కానీల్లో, పేటల్లో కనీసమైన మౌళిక వసతులు లేక దుర్భరమైన జీవజనం గడుపుతున్నా వారి సమస్యలు పరిష్కరించడంలేదు. అధికార పార్టీకి చెందినవారే అనేక దాడులకు పాల్పడుతున్నా వాటిని అరికట్టి బాధితులను రక్షించడంలో వైఫ్యలం చెందిన చంద్రబాబు నేడు దళితతేజం పేర సభలు నిర్వహించడం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు.

నిజంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి దళితులపట్ల చిత్తశుద్ధి వుంటే దళితుల సాగులో వున్న భూములకు పట్టాలి వ్వాలి. వారి భూములను ఆక్రమించుకున్న పెత్తందార్లుపై చర్యలు తీసుకోవాలి.

ఖాళీగా వున్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు, మౌళిక వసతులు కల్పించాలని సిపియం పార్టీ డిమాండ్ చేస్తుంది.

# ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

విశాఖపట్నం : మాధవధారలో గల శ్రీ మాధవ యువజన సమాజం కమ్యూనిటి హాల్‌లో ఈ నెల 10వ తేదిన ఉదయం 9 గంటలకు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్ట్, ఎంపిఎం ట్రస్ట్ సంయుక్తంగా ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా మాజి పార్లమెంట్ సభ్యులు గీతం విశ్వ విద్యాలయం చైర్మన్ ఎంఎల్‌పి డాక్టర్ ఎంవీవీఎస్.మూర్తి సారధ్యంలో గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి సహకారంతో అన్ని రకాల ఉచిత వైద్య సేవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ వైద్య శిభిరానికి ముఖ్య అతిధిగా ఎంఎల్‌సి.మూర్తి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిభిరానికి చూట్టు ప్రక్కల ప్రాంతలయిన మాధవధార, కళింగనగర్, తెన్నేటినగర్, శంకర్‌నగర్, సీతన్నగార్డెన్స్, ఉడాకాలనీ, అప్పయ్యనగర్, మహత్‌కాలనీ, తదితర ప్రాంతలలో ఉన్న ప్రజలంత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని నిర్వహకకులు కోరారు.

### వేసవిలో నీటిసరఫరా కోసం డయల్-ఏ-ట్యాంకర్ సేవలు

# వినియోగించుకోవాలి

**- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**

విశాఖపట్నం : జివిఎంసి పరిధిలో నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టు నిమిత్తం డయల్-ఏ-ట్యాంకర్ ద్వారా త్రాగునీరు సరఫరా చేయుటకు ప్రజలు ఫోన్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ -1800-4250-0009 ల్యాండ్ లైన్ నెంబర్ -2569335 మరియు 2762876 లకు ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని కమిషనర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫోన్ ద్వారా ట్యాంకర్ బుక్ చేసుకోవాలని, ట్యాంకరును వినియోగదారుని ఇంటికి దగ్గరలోనున్న ట్యాంకర్ ఫిల్లింగ్ ప్రదేశం నుండి పంపిస్తారని పేర్కొన్నారు. ట్యాంకర్ వచ్చినపుడు తగిన రుసుంను ట్యాంకర్ డ్రయివర్‌కు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. వేసవిలో ప్రతి రోజు 24 గంటలు ట్యాంకర్ బుక్ చేసుకోనే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.

**టోల్ ఫ్రీ నెంబర్**

**1800-4250-0009**

**ల్యాండ్ లైన్ నెంబర్ -**

**2569335 - 2762876**

# గీతం ఇంజనీరింగ్ ప్రవేశాలకు అనూహ్య స్పందన

### 11 నుంచి దేశ వ్యాప్తంగా 48 కేంద్రాలలో ప్రవేశ పరీక్ష

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ఇంజనీరింగ్, ఫార్మశీ కోర్సులలో ప్రవేశానికి గాను ఏప్రిల్ 11వ తేదీ నుంచి నిర్వహించనున్న గీతం అడ్మిషన్ టెస్ట్ - 2018 కు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి అనూహ్య స్పందన లభించింది. దాదాపు 80 వేల మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఒడిస్సా, పశ్చిమ బెంగాల్, న్యూఢిల్లీ సహా దేశంలోని 48 పట్టణాలలో ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు. ఏప్రిల్ 11వ తేది నుంచి 26 వ తేది వరకు జరిగే ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్లాట్ బుకింగ్ ద్వారా పరీక్ష తేదీలను, ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. గీతం వెబ్‌సైట్ ద్వారా తమ అప్లికేషన్ నెంబర్ సహాయంతో స్లాట్ బుకింగ్ చేసుకున్న విద్యార్థులు వెంటనే హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని సూచించారు. రెండు గంటల కాలవ్యవధి గల ప్రవేశ పరీక్ష 400 మార్కులకు ఉంటుందని తప్పు సమాధానానికి ఒక మార్కును తీసివేయటం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష పూర్తి అయిన నాలుగు రోజులలో అంటే ఏప్రిల్ 30వ తేదిన ఫలితాలను వెల్లడిస్తామని అడ్మిషన్ల డైరక్టర్ తెలిపారు. గీతం ప్రవేశ పరీక్షలో మొదటి 10 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 11 నుంచి 100 ర్యాంకు వరకు లభించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని వెల్లడించారు.

గీతం ప్రవేశపరీక్షలో విద్యార్థులకు లభించిన ర్యాంక్ ఆధారంగా అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాల్లో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ లోనూ, కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఆన్‌లైన్ విధానంలో అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కర్ణాటక విద్యార్థులకు 25 శాతం సీట్లు బెంగళూరు కేంపస్‌లో ప్రతిభ ఆదారంగా భర్తి చేస్తామన్నారు.

# ఐఐఎస్సీ శాస్త్రవేత్తకు గీతం సన్మానం



సాగర్‌నగర్ : ప్రఖ్యాత ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ ) లో మాలిక్యులర్ రిప్రొడక్షన్ డవలప్‌మెంట్ అండ్ జెనెటిక్స్ విభాగం సీనియర్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ పి.కొండయ్యను సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సన్మానించింది. జీవ శాస్త్రంలో ముఖ్యంగా జన్యు శాస్త్రంలో చేయితగ్గ పరిశోధనలను సూచించారు. గీతంలో ప్రయెగ శాలలు అత్యున్నతంగా ఉన్నాయని ప్రశంషించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తను యుజిసి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్. రామకృష్ణ సన్మానించారు.కార్యక్రమంలో గీతం బయెటెక్నాలజీ శాస్త్ర విభాగం అధిపతి మళ్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

### ఫైనాన్స్ మాడ్యుల్ అండర్ ఇ.ఆర్.పి పై

# అవగాహన పెంపొందించుకోవాలి

**- ఐటి జాయింట్ డైరక్టర్ డి.యస్.యస్ సోమరాజు**

విశాఖపట్నం : ఫైనాన్స్ మాడ్యూల్ అండర్ (ఇ.ఆర్.పి) ఎంటర్‌ప్రైజెస్ రిసోర్స్ ప్లానింగ్ పై అందరు అధికారులు, సిబ్బంది అవగాహన పెంపొందించుకోడానికి శిక్షణ దోహదపడుతుందని ఆంధ్రప్రదేశ్ డైరక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఐటి సంయుక్త సంచాలకులు డి.యస్.యస్ సోమరాజు పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ఆయన శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు రోజులపాటు శిక్షణా తరగతులుంటాయని పేర్కొన్నారు. మొదటి రోజు కంటింజెంట్ బిల్ తయారీ, అనుమతి, చెక్ అసైన్‌మెంట్, నాన్ ట్యాక్సు రెవెన్యూ, ఫైనాన్స్ మాడ్యూల్‌పై శిక్షణనిచ్చారు. ప్రతి అధికారి, అకౌంటెంట్, గుమస్తాలు అకౌంట్స్ నిర్వహణపై పూర్తి అవగాహనతో ఎప్పటికప్పుడు మార్పులను అనుసరించాలని కోరారు. అదేవిధంగా ఫైనాన్స్ మాడ్యుల్ తయారీకి పది సూత్రాలు పాటించాలని కోరారు. మంగళవారం జివియంసి అవసరాలకను గుణంగా బడ్జెట్ తయారీ, ఆమోదం, బుధవారం ఫైనాన్స్ మాడ్యూల్ మరియు నాన్ ట్యాక్సు రెవెన్యూ మాడ్యూల్ పై శిక్షణ ఉంటుంది. క్షణా తరగతులకు మున్సిపల్ పరిపాలన అదనపు సంచాలకులు పి.ఆశాజ్యోతి, అదనపు కమిషనర్లు జి.వి.వి.యస్ మూర్తి, సకలారెడ్డి, యస్.యస్ వర్మ, వ్యయపరిశీలకులు వై మంగపతిరావు, డి.సి.ఆర్ సోమన్నారాయణ, అందరు జోనల్ కమిషనర్లు, క్లరికల్ స్టాప్ తదితరులు హాజరైనారు.

# ప్రధాని పాలనలో దేశం అధోగతి పాలవుతోంది



విశాఖపట్నం : దేశ చరిత్రలో ఇటువంటి పాలన చూడలేదు అని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు అన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను, అణచివేతలను అరికడుతూ దేశంలో శాంతి సామరమస్యం నెలకొనాలని ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ పిలుపు మేరకు పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి ఆదేశాలతో నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం జీవీఎంసీ ఎదుట వున్న గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష జరిగింది. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలనలో దేశం అధోగతి పాలవుతుందని రాష్ట్రం చంద్రబాబునాయుడు పాలనలో పారదర్శికత లోపించిందని ద్వజమెత్తారు. వీరిద్దరూ దేశానికి, రాష్ట్రానికి చీడపురుగుల్లాగా తయారయ్యారని ఎద్దేవాచేశారు. దేశంలో మతసామరస్యం పరిరక్షించేందుకు ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పూనుకున్నారని ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా నిరసన దీక్షలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు న్యాయం జరిగేవరకూ పోరాడుతుందని దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం ఎంతైనా అవసరం అని అన్నారు. డీసీసీ అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి దేశానికి విడదీయరాని బంధం ఉందని, ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. నరేంద్ర మోదీ, చంద్రబాబు వలన దేశానికి, రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని అన్నారు. కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, వుడా మాజీ చైర్మన్ పీఎస్ఎన్ రాజు, గుంటూరు భారతి, మాజీ ఎమ్మెల్సీ రేవు రత్నకుమారి, మంత్రి రాజశేఖర్, కంటుమచ్చు తాతారావు, తోట వాసుదేవరావు, యర్రంశెట్టి శ్రీనివాస్, ఉరుకూటి అప్పలనాయుడు, రజియా ఖాన్, సునంద, పర్విన్‌ఖాన్, అబీదా, శేషం శ్రీనివాసరావు, లింగం శ్రీను, బల్లా శ్రీను, జెర్రిపోతులు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# మాధవధార అభివృద్ధికి నిరంతరం కృషి



కంచరపాలెం : మాధవధార అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు మాధవధార శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్ష, కార్యదర్శి భగవతి శ్రీరాంమూర్తి, సనపల అప్పలస్వామి తెలిపారు. ఈ సందర్భంగా మాధవధార శ్రీ కోదండరామాలయం, మాధవధార స్మాసానవాటికలో బోరువెల్స్ ఎర్పాటుతో పాటు మాధవధార గ్రామంలో ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజిలో గతుకులను కప్పి పూర్తిచేయ్యాలని ఉత్తర నియోజక వర్గం శాసన సభ్యులు పి.విష్ణుకుమార్‌రాజుకు వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్‌రాజు సంబందిత అధికారులకు పోన్ ద్వారా సమాచారం అందించి తక్షణమే పనులను ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగుయువత కార్యదర్శి సనపల వరప్రసాద్, శ్రీ మాధవ యువజన సమాజం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికలకు ఇతోధికంగా సహకరించాలి

### స్మాల్ అండ్ మీడియం డైలీ న్యూస్ పేపర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తిలక్




విశాఖపట్నం : వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తున్న స్థానిక పత్రికలకు ప్రభుత్వం ఇతోధికంగా సహకరించాలని స్మాల్ అండ్ మీడియం డైలీ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.బి.జి. తిలక్ కోరారు. విజయవాడలోని ఐలాపురం హోటల్ లో జరిగిన రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో అసోసియేషన్ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా తిలక్, ప్రధాన కార్యదర్శిగా గ్రేటర్ న్యూస్ దినపత్రిక ఎడిటర్ ఎన్.ఎస్.ఆర్.కే.బాపు రావు రెండవ సారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ స్థానిక పత్రికలు ఎన్నో ఇబ్బందులు నేడు ఎదుర్కొంటున్నాయి అని అన్నారు. ప్రభుత్వం స్థానిక పత్రికల పట్ల విశాల దృక్పథం తో సానుకూలంగా చిన్న పత్రికల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కె.ఎస్.రంగ సాయి మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వం నుండి రావలసిన ప్రకటనల వాటా సాధించేందుకు అసోసియషన్ కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్.ఎస్.ఆర్.కే.బాపు రావు ,ఉపాధ్యక్షులుగా యం.వి.గంగాధరరావు, సహాయ కార్యదర్శిగా కే.వెంకరెడ్డి, కోశాధికారిగా బి.ఎం.ఆనంద్, కార్యవర్గ సభ్యులుగా కే.వి.ఎస్.కే.జే.శర్మ, కే.అనిల్ కుమార్ రెడ్డి, బి.గోపీనాథ్ రావు, ఏం.కృష్ణ రావు, కే.వి.వి.ఉమామహేశ్వర రావు,కే.నాగమణి లు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. రాష్ట్రం లోని అన్ని ప్రాంతాల నుండి వచ్చిన ప్రచురణ కర్తలు కొత్తగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించారు.

# విజయభాను

## సంపాదకీయం

## ఎస్సీ, ఎస్టీ అమలుతో నష్టం

ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ దళిత సంఘాలు పిలుపునిచ్చిన మేరకు దేశవ్యాప్తంగా సాగిన బంద్ హింసాత్మకంగా మారి తొమ్మిది మంది మరణించడం విషాదకరం. ఉత్తరాది రాష్ట్రాల్లో ఈ బంద్ సందర్భంగా తొమ్మిది మంది చనిపోగా, వందలాదిమంది గాయపడ్డారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా దళిత సంఘాలు ఇచ్చిన బంద్ హింసాత్మకంగా మారటం మన సామాజిక వైరుధ్యాలకు ప్రతిఫలంగా చెప్పుకోవచ్చు. ఇంత పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరుగటం, వివిధ రాష్ట్రాల్లో తీవ్ర ఉద్రిక్తతలు ఏర్పడి కర్ఫ్యూ విధించే స్థితి రావటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. గతంలోనూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు, ముఖ్యంగా వామపక్షాలు చేపట్టిన బంద్ సందర్భాల్లో కూడా ఇంతటి హింస, ప్రాణనష్టం జరుగకపోవటాన్ని యాదృచ్ఛికంగా తీసుకోవాల్సింది కాదు. తొలిసారిగా దళిత బహుజనులు తమ ఆత్మగౌరవ ప్రతీకగా పరిగణిస్తున్న ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిరక్షణ కోసం దేశవ్యాప్త బంద్ చేపట్టారు. ఈ బంద్ ప్రభావం ఉత్తరాదిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్రపదేశ్, బీహార్, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో తీవ్రంగా ఉండగా, దక్షిణాదిన నామమాత్రంగా కూడా లేకపోవటం గమనార్హం. దళిత సంక్షేమం దృష్ట్యా ఇప్పటి వరకు గడించిన అనుభవాల నుంచి ఇంకా పాఠాలు నేర్చుకోవలసి ఉందని ఈ బంద్ సూచిస్తున్నది. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టానికి ప్రస్తుతం సుప్రీంకోర్టు చేసిన తాజా సవరణలు, ఆ చట్టాన్ని నీరుగార్చే విధంగా ఉన్నాయని దళితవర్గా లు ఆవేదన చెందుతున్నాయి. గత కొన్నేండ్లుగా, ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితవర్గాలపై దాడులు ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే సుప్రీంతీర్పు రావటం పట్ల దళితుల్లో మరింత అభద్రత, ఆందోళన వ్యక్తం కావటానికి కారణమైంది. గోరక్షణ పేరిట ఉత్తర్రపదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రా ల్లో దళితులపై దాడులు, హత్యలు చోటుచేసుకున్నా యి. అఖ్లాక్ ఉదంతం మొదలు ఇటీవల దళితుడు గుర్రంపై సవారీ చేశాడన్న కారణంతో హత్య చేసిన ఉదంతం దాకా ఎన్నో దాడులు జరిగాయి. ఇక పరువు హత్యలు, దళిత మహిళలపై జరుగుతున్న దాడులు నిత్యకృత్యమయ్యాయి. మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నవి కొన్ని అయితే, వెలుగు చూడనివి అంతకు ఐదురెట్లు ఉంటాయని సామాజిక, దళిత ఉద్యమకారులు అంటున్నారు. ఈ దాడులన్నీ బీజేపీ పాలిత, ప్రభావిత ప్రాంతాలే కావటం కాకతాళీయం కాదు. ఈ ప్రాంతాలలో ఇప్పటికీ భూస్వామ్య ఆధిపత్య విధానాల కొనసాగింపుగా కొనసాగుతున్న ఖాప్ పంచాయితీలు నడుస్తున్నాయి. దళితులపై సాంఘిక బహిష్కరణలు సాగుతున్నాయి. దళితవర్గాలపై జరుగుతున్న హిం సాదౌర్జన్యాల నేపథ్యంలోనే ఉనా ఉద్యమం పురు డు పోసుకున్నది. ఇలాంటి సామాజిక వైరుధ్యాల నేపథ్యాలే ఉత్తరాది రాష్ట్రాల్లో తీవ్ర ఉద్రిక్తతలు, హింసకు పునాది. ఉత్తరాదితో పోలిస్తే ఏ రూపంలో చూసినా దక్షిణాదిన దళితులపై హింసా దౌర్జన్యాలు తక్కువేనని గణాంకాలన్నీ చెబుతున్నాయి. అందుకే దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళలో బంద్ హింసాత్మకంగా మారలేదు. ఇందుకు సామాజి క స్థితిగతులే కారణంగా చెప్పుకోకతప్పదు. దళితుల ఆత్మగౌరవ పోరాటానిది వేల సంవత్సరాల చరిత్ర అయితే, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టానిది ఏడు దశాబ్దాల చరిత్ర. తరతరాల వివక్ష, అణిచివేతల నుంచి ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన దళితవర్గాలకు రక్షణ కల్పించి, ఆత్మగౌరవాన్ని నిలిపేందు కోసం 1955లోనే పార్లమెంట్ అంటరానితనంపై, వారిపై దాడుల నిరోధక చట్టాన్ని చేసింది. 1976లో దీన్ని పౌరహక్కుల చట్టంగా పేరు మార్చినా అది దళితులకు అన్నివిధాలుగా రక్షణ కల్పించటంలో, ఆత్మగౌరవాన్ని నిలుపటంలో విఫలమైందని గ్రహించారు. ఈ క్రమంలోంచే 1989లో ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టానికి కూడా సామాజిక పరిస్థితులకు అనుగుణంగా మరింత పదునుపెడుతూ 2015లో మరికొన్ని సవరణలు చేశారు. అయినా రోజురోజుకూ దళిత వెనుకబడిన వర్గాలపై దాడులు పెరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఈ చట్టాన్ని మరింత నిర్వీర్యం చేసేదిగా ఉన్నాయని దళిత వర్గాలు భావిస్తున్నాయి. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదైన వెంటనే అరెస్టు చేయాల్సిన అవసరం లేదని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఉద్యోగులైతే వారి అరెస్టు కు సంబంధిత ఉన్నతాధికారుల అనుమతి కావాలి.

# పేదల అభ్యున్నతికి టీడీపీ కృషి



అచ్యుతాపురం: పేదల అభ్యున్నతికి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందని యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో నూత నంగా మంజూరైన పింఛన్లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. అంతకుముందు పూడిమడకలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఛైర్‌పర్సన్ లాలం భవానీ, టీడీపీ సీనియర్ నాయకులు లాలం భాస్కరరావు, ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, జెడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనువాసరావు, సర్పంచ్‌లు, ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి బాబ్జి, ఈగల అప్పలనాయుడు, పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ దేశంశెట్టి ఎల్లయ్య నాయుడు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంత ఇంటి కల నిజం చేస్తాం



అనకాపల్లి : నియోజకవర్గంలో ప్రతీ పేదవాడికి సొంత ఇంటి కళ నిజం చేయాలన్నదే లక్ష్యమని ఎమ్మెల్యే పీలా గోవంద సత్యనారాయణ అన్నారు. మండలంలో సత్యనారాయణపురం శంకరం వద్ద, పేదలకోసం నిర్మిస్తున్న గృహ నిర్మాణ సముదాయ పనులను వివిధ శాఖల అధికారులతో పరిశీలించారు. సత్యనారాయణ పురం, మెగా లే అవుట్ ప్రధాన రహ దారి నిర్మాణానికి 29 కోట్ల నిధులతో రోడ్లను నిర్మిస్తున్నామని లే అవుట్‌లో పాఠశాల, షాపింగ్ కాంప్లెక్స్ రైతు బజార్, అంగన్‌వాడీ సెంటర్, ప్రైమరీ హెల్త్ సెంటర్, బస్టాప్, తదితర మౌళిక వసతులతో కూడిన మరో ఆరుకోట్ల 77 లక్షల నిధులతో అభి వృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అందుకు సంబందించి, అధికారులతో చర్చించారు. లే అవుట్‌కు తగినంత విద్యుత్ సౌకర్యం కల్పించడానికి 98 లక్షల రూపాయలు ఆర్‌ఈసిఎస్ సంస్థకు చెల్లించడం జరిగిందని అన్నారు. అలాగే శంకరం గృహ సముదాయ నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నాయని, త్వరలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. శంకరం, గృహ నిర్మాణ సముదాయానికి సరిపడేంత త్రాగునీరు అందించేందుకు ఇప్పటికే పనులు పూర్తి చేసామన్నారు. అలాగే మిగిలిన అభివృద్ధి పనులు కూడా, త్వరిత గతిన పూర్తి చేసేందుకు సన్నహాలు చేస్తున్నామని అన్నారు. అందుకు సంబందించి టిడ్‌కో అధికారంతో శంకరం, సత్యనారాయణపురం లే అవుట్ నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్సీ మేహర్ ప్రసాద్, హౌసింగ్ పిడి ప్రసాద్, డిఈ ఆనంద్, ఎస్‌ఈ కుమార్, ఈఈ డిఎన్ మూర్తి, డిఈ కేజీ జయకుమార్, ప్రాజెక్టు మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరిన రిలే దీక్షలు

నర్సీపట్నం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ ప్రత్యేక హోదా సాధన కోసం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద చేస్తున్న రిలే నిరాహారదీక్షలు మూడో రోజు సోమవారం కూడా కొనసాగాయి. ముందుగా ర్యాలీగా వెళ్లి స్టేట్‌బ్యాంక్ ముందు బైటాయించి నినాదాలు చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి మద్దతుగా జిల్లా వైసిపి అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం నాలుగు సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందన్నారు. దేశంలో 11 రాష్ట్రాల్లో హోదా అమలు అవుతోందని, కొత్తగా ఏర్పాటైన నవ్యాంధ్రప్రదేశ్‌కు మాత్రం హోదా సాధనలో చంద్రబాబు విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ తమరాన అప్పలనాయుడు, నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ, సుర్ల సత్యనారాయణ, శెట్టి నూకకరాజు, సీనియర్ నాయకులు చిటికెల భాస్కరనాయుడు, సుర్ల గిరిబాబు, గొలుసు నర్సింహమూర్తి, ధనిమిరెడ్డి నాగు, ఆరుగొల్లు రాజుబాబు, గుడబండి నాగేశ్వరరావు, భేతిరెడ్డి వెంకటరెడ్డి, చోటి, బయపురెడ్డి చినబాబు, మున్సిపాలిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న వైసీపీ శ్రేణులు



## దీవిస్‌లో రక్తదాన శిబిరం

భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ దీవిస్ లో దివీస్ చంద్ర 50 వ జయంతి సందర్భంగా దివీస్ లేబరేటరీస్ యాజమాన్యం. సిబ్బంది కలిసి నిర్వహించిన రక్తదాన శిబిరం లో 1300 మంది కి పైగా రక్తం దావం చేశారు . ఎన్ టి ఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంకు వారు ఈ శిబిరాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమం లో దీవిస్ అధికారులు పాల్గొన్నారు.

## సమయం కవి

### 'స్వర్ణ మందిరం'

సిరపూదుల చిన్నది
భలే, భలే గున్నది రంజుభలేగున్నది
అదినా ఇంటి పేరు అన్నది
స్వర్ణ మంజిరినన్నది
సోకు మీద ఉన్నది
స్వర్ణ మందిరం లాంటి
బ్యాడీ బిల్డింగ్ ఉన్న దానినన్నది
నా కనురెప్పలు ఆర్పనివ్వకుండ ఉన్నది
అయస్కాంతంనన్నది
స్వర్ణమంతా ఉన్నది
నా స్వర్ణ మందిరంలో అన్నది ...॥సిర॥
గజ్జెలు కట్టింది గల, గల లు మ్రోగిస్తున్నది
నర్తకినన్నది - నాట్యమాడుచున్నది
దాహం - దాహం గున్నదంటేను
గుటకలు వేస్తున్నావు
నీ దాహం తీరుస్తానన్నది
జాప్యం చేస్తేను పై అంతస్తుకు ఎక్కుతానన్నను
స్వర్గ సీమ తారలల్లా!
నాలానే తల్క్ - తల్కనుంటరు
పై రుచులకు ఎగబాకరనేల
వాళ్లు అదే పనిలో ఉంటరు
బిజీ - బిజీగ ఉంటరు
కాల్‌షీట్ ఉన్నదా అన్నది ...॥సిర॥
ఆ, కట్టె, ఆ, కట్టు చీరనిండా పువ్వులే;
ఏ పువ్వుని ముద్దెట్టాలో తెలియకున్నది
గగన కుసుమమై మెరియాడుచున్నది
జ్యూవెల్లరీ షాపులల్లా! దీని ముందు
భళాదూర్ అన్నవి
ఆ, చూపుల్లో - కైపులు
ఆ, ఒంపుల్లో - సోంపులు
ఆ, గెంతుల్లో - తకదినలు
తల్చుకుంటే - తనివి తీర్చుకోవాలని ఉన్నది ...॥సిర॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 77029771293

## పంచాంగం

మాసం : ఛైత్ర; తిథి : దశమి రా.తె.4.37; శ్రవణం రా.9.42; రా.వ.2.03ల 3.48.

మంగళవారం 10-04-2018

a **మేషం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. b **వృషభం** : కొంతమంది సూటిపోటి మాటలు పడ టం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు.సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజిస్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు. c **మిథునం** : మీరు చేసే పను లకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యు లకు బహుమతులను అందజేస్తారు. d **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహుమతులను అందజేస్తారు. మీలోని శక్తి సామ ర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తి కరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు. e **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు , లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యో గస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. f **కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అను కూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది. g **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది. h **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. i **ధనుస్సు** :వ్యాపా రాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. j **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్న తనంగా భావించ˘కండి. విద్యా, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విలాస వస్తువులు అమర్చు కోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యం తరరాలెదుర్కోవలసి వస్తుంది. k **కుంభం** : చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసు కుంటారు. L **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి.

# వైకాపా ప్రత్యేక హోదా దీక్షలు



భీమునిపట్నం : ప్రత్యేక హోదా సాదనకు దిల్లీలోని ఆంధ్రాభవన్ లో అమరణదీక్షలు చేస్తున్న వైకాపా నాయుకులు వరుసగా మూడో రోజు కూడా నిరసనలు కొనసాగించారు తగరపు వలస కూడలి వద్ద నియోజకవర్గ సమన్వయ కర్త అక్రమాని విజయ నిర్మల అద్యక్షతన రిలే దీక్షలు చేశారు.ఈ రోజు పద్మనాభం మండలం పార్టీ అద్యక్షులు కె.రాంబాబు ఆద్వర్యంలో సుమారు 200 మంది దీక్షలో కూర్చొన్నారు వీరికి నియోజకవర్గ సమన్వయ కర్త అక్రమాని విజయ నిర్మల,కాకర్ల పూడి.శ్రీకాంత్ రాజులు పూలమాలలు వేసి శిభిరాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిధిగా కొయ్య. ప్రసాదరెడ్డి వచ్చి సంఘీభావం తెలిపారు.దీక్షలో వై.కా.పా విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త. ప్రభాకర్ నాయుడు, గరికిన వెంకట్ లు పాల్గొన్నారు. ఇందులో అక్రమాని వెంకటరమణ, జీరు.వెంకటరెడ్డి, అల్లిపిల్లి. నరసింగరావు, వాసుపల్లి కొండబాబు,రఘునాథ రెడ్డి,బోని బంగారునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా భూస్వచ్ఛీకరణ

రోలుగుంట : మండలంలోని కొండపాలెం రెవెన్యూ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన భూస్వచ్ఛీకరణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ రెవెన్యూలో 1 నుంచి 147 సర్వే నెంబరు వరకూ సుమారుగా 767 ఎకరాల విస్తీర్ణంలో రికార్డుల ప్రకారం పంట భూములున్నాయి. వీటికి సంబంధించి వారం రోజులుగా సర్వే జరుగుతోంది. ఆదివారం నాటికి 99వ సర్వే నెంబరు వరకూ గల 447 ఎకరాల్లో సర్వే పనులు జరిగాయి. గ్రామాల్లో దండోరా వేయించి రైతుల పట్టాదారు పుస్తకాలను రెవెన్యూ రికార్డులను సరిపోల్చి రైతులు భూముల సర్వే పూర్తి చేస్తున్నారు. సర్వేయర్ జగన్మోహనరెడ్డి, సహాయక వీఆర్వోలు కృష్ణంనాయుడు, బడ్డు శ్రీనివాసరావు, విఆర్‌ఎ సముద్రం పాల్గంటున్నారు. భూయాజమానులు పట్టాదారు పాసు పుస్తకాలతో తమకు ముందుగా తెలియజేసిన సమాచారం మేరకు ఆ తేదీల్లో తమ భూముల వద్దకు వచ్చి సర్వేకు సహకరించాలని వీఆర్వో కోరారు.

## ఈ నెల 25 నుంచి

# గ్రంధాలయంలో వేసవి శిబిరం

భీమునిపట్నం : స్థానిక గ్రంధాలయం లో ఈ నెల 25 నుంచి జూన్ 7 వరకూ గ్రందాలయం లో వేసవి శిభిరం నిర్వహిస్తున్నామని గ్రంధాలయం అధికారిణి ఎన్ రాధిక చెప్పారు.పిల్లలకు పుస్తక పఠనం పట్ల బాలలకు ఆసక్తి కలిగించేందుకు వేసవి శిభిరాలను నిర్వహించేందుకు జిల్లా గ్రంధాలయ సంస్థ ఏర్పాట్లు చేస్తోందని .ఈ శిభిరం లో సంగీతం,నాట్యం,నాటకం, చిత్రలేఖనం, కాగితాలతో ఆకృతులు తయారీ, ఆంగ్ల బాషపై పట్టు సాధించడంవంటి అంశాలపై అవగాహన కల్గిస్తారని,పిల్లల్లో విజ్ఞాన వికాసాన్ని అభివృద్ధి చెయడం లో బాగంగా నిర్వహిస్తున్న ఈ శిభిరం లో పాల్గొన్న విద్యార్థుల లో విజేతలను గుర్తించి బహుమతులు ధ్రువపత్రాలు అంధిస్తామని గ్రంధాలయం అధికారిణి రాధిక తెలిపారు.

# అన్నదానం ప్రారంభం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విజయ్‌బాబు

నర్సీపట్నం : నర్సీపట్నంలో పేదలకు ప్రతీ సోమవారం మరిడిమాంబ అమ్మవారి ఆలయం వద్ద రోడ్లు, భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు, అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ ఏర్పాటు చేసన అన్నపూర్ణ అక్షయపాత్ర సొసైటీ పేరిట అన్నదానం కార్యక్రమాన్ని విజయ్‌బాబు ప్రారంభించారు. స్వయంగా పేదలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు ఉన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## 828 మందికి
# ఉచిత వైద్య పరీక్షలు

విశాఖపట్నం: రాజ్యసభ సభ్యులు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి సేవాపీఠం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సంచార వైద్యశాలల ద్వారా 828 మందికి ఉచిత వైద్యసేవలందించారు. రిక్షాకాలనీ, స్వతంత్రనగర్, రాజుల తాళ్లవలస, యల్లపువానిపాలెం, మూడుగుళ్లు, కుమ్మరవీధి, దొండపర్తి, రైల్వే న్యూకాలనీ, గొడారి గోతులు, కైలాసపురం, లక్ష్మీనారాయణపురం తదితర ప్రాంతాల్లో సంచార వైద్యశాలలు ఏర్పాటు చేశారు. అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## గంధం చెక్కల అరగతీతకు
# సిద్ధం చేస్తున్న అధికారులు



సింహాచలం : సింహగిరిపై వెంచేసియున్న అప్పన్నస్వామి ప్రధాన ఉత్సవాలలో అత్యంత ప్రాధాన్యత గల ఉత్సవం చందనోత్సవం ఈ నెల 18 న జరుగనున్న నేపథ్యంలో అప్పన్న మూలవిరాట్టుకు చందనంతో పూతపూయటం ఆచారం అందుకుగాను గంథం అరగతీత కి అవసరమైన గంధపుచెక్కలు ఇటీవల కేరళరాష్ట్రం నుంచి తెప్పించిన గంధపు చెక్కలలోని 32 కేజీ ల బరువుగల చెక్కలను దేవస్థానం ఏఈఓఆర్‌వీఎస్ ప్రసాద్ మరియు వైదికులు పర్యవేక్షణలో సిబ్బందితో ముక్కలు కోయించి చెక్క లను అరగదీత కార్యక్రమానికి సిద్ధంచేస్తున్నారు ఈచందనం అరగదీత కార్యక్రమం ఈ నెల 12 వ తారీఖున ప్రారంభించనున్నారు గంధపు చెక్కలు అరగదీయటం ద్వారా వచ్చిన గంధంకి వైదికులు అర్చక స్వాములు వనమూలికలు పరిమళాలు వెదజల్లె సుగంధ ద్రవ్యాలు కలిపి చందనం తయారు చేసి చందనోత్సవం నాడు స్వామికి పూతపూయనున్నారు.

## లారీ ఢీకొని ఒకరుకి తీవ్ర గాయాలు



పరవాడ: మండల కేంద్రమైన పరవాడ గజిల్ హోటల్ దగ్గర లారీ ఢీకొని ఒకరికి గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారము రేఖవానిపాలెనికి చెందిన మొల్లి మహేశ్వరావు ఉటగెడ్డ నుండి పరవాడ వైపు ద్విచక్రవాహనముపై వస్తున్న వ్యక్తిని పరవాడ సినిమాహాల్ జంక్షన్ నుండి వెళ్తున్న లారీ సరిగ్గా గజిల్ హోటల్ సమీపంలో గల వెల్డింగ్ షాపుకి టర్నింగ్ తీసుకుంటుండగా ద్విచక్ర వాహనముపై వస్తున్న మొల్లి మహేశ్వరావు ను ఢీ కొట్టింది. ఆయన కాళ్ళకు తీవ్ర గాయాలు కావడంతో గాజువాకలో గల ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పరవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా శ్రీసత్యసాయి సేవా సమితి 34వ వార్షికోత్సవం

విశాఖపట్నం: శ్రీ సత్యసాయి నగర సేవా సమితి 34వ వార్షికోత్సవం సోమవారం ఎంవీపీ కాలనీలోని శ్రీ సత్యసాయి ప్రేమ సదన్ మందిరంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సత్యసాయిసేవా సమితి ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు ఎస్‌జి.చలం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ సేవా సమితి కన్వీనర్ వివిధ సేవా కార్యక్రమాల వివరాలు తెలియచేశారు. అనంతరం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి పూర్వ విద్యార్థి, గాయకుడు పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉన్నతాధికారి ఎన్.రవికుమార్ శ్రీ సత్యసాయి బాబా వారితో వారి అనుభవాలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధర లేక టమాటా రైతు దిగాలు

గొలుగొండ : మండలంలో రైతులు పండించిన టమాటాలకు ధర లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారులు 20కిలోల రూ.50కు మించి కొనుగోలు చేయం లేదు. ఈ ప్రాంత రైతులు లారీలతో విశాఖ మార్కెట్‌కు తరలిస్తున్నారు. రవాణా చార్జీలు కూడా రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.20వేలు నష్టపోయామని వారు వాపోతున్నారు.

## నేడు తాగునీటి పై అత్యవసర సమావేశం

నాతవరం : నేడు వెలుగు కార్యాలయంలో తాగునీటి పై అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్.యాదగిరీశ్వరరావు అన్నారు.

# ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- రీ-ఓపెన్ అయిన ఫిర్యాదులకు సంతృప్తికర సమాధానాలు ఇవ్వాలి
- మీ కోసంలో అందిన ఫిర్యాదులు 265, డయల్ యువర్ కలెక్టర్‌కు 13 ఫోన్ కాల్స్

: జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జి.సృజన



విశాఖపట్నం: ప్రజల నుండి అందే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని సకాలంలో వాటిని పరిష్క రిస్తామని భరోసా ఇచ్చారు.

అనంతరం అధికారు లతో ఆమె మాట్లాడుతూ పెండింగులో ఉన్న పిటిషన్లను సత్వరమే పరిష్కరించా లన్నారు. క్లోజ్ చేసిన పిటిషన్లు చాలా రీ-ఓపెన్ అవుతున్నాయని అటువంటి వాటికి సంతృప్తికరమైన సమాధానాలు ఇచ్చి క్లోజ్ చేయాలన్నారు. మొత్తం 8002 ఫిర్యాదులు, రీ-ఓపెన్ కాగా అందులో 2970 రెవెన్యూ శాఖమే అధికంగా వున్నాయన్నారు. తదుపరి హౌసింగ్ 1301; పంచాయితీ రాజ్ 671, సివిల్ సప్లైస్ 567, డిఆర్‌డిఎ 489, ఎక్సైజ్‌శాఖ 159, పోలీస్‌శాఖ 144, రోడ్లు భవనాలశాఖ 141 ఉన్నాయని ఆయన తెలిపారు. వీటన్నింటినీ వారం రోజుల్లో పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. వాటిని ఏ విధంగా పరిష్కరించారో తాను రాండమ్‌గా పరిశీలిస్తానన్నారు. అదేవిధంగా అందిన 265 ఫిర్యాదులను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు.

**డయల్ యువర్ కలెక్టర్**

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 13 ఫోన్‌కాల్స్ వచ్చాయి. పలువురు ఫోను ద్వారా వారి సమస్యలను విన్నవించుకుని పరిష్కరించమని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ డా.సృజన స్వయంగా ఫోన్‌కాల్స్‌ను స్వీకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్-2, డా.సిరితో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాధవధారలో నేడు ఉచిత వైద్య శిబిరం

కంచరపాలెం: జివిఎంసి 39వ వార్డు పరిధి మాధవధార ప్రాంతంలో ఉన్న శ్రీ మధవస్వామి కల్యాణ మండపంలో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు టీడీపి అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు తెలిపారు. ఈమేరకు ఎన్.టి.ఆర్ సేవాసమితి ట్రస్ట్, ఎం.పి.ఎం.ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గీతం దంత వైద్య కళాశాల మరియు జిమ్‌సర్ ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తునమన్నారు. ఈవైద్య శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటుగా అన్నిరకాల దంత పరీక్షలు, రక్తపోటు, మధుమేహవ్యాధి పరిక్షలు గర్భిణీ స్త్రీ లకు మహిళా శిశు ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించిఉచితంగా మందులు పంపిణీచేస్తామన్నారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ ఎం .వి.ఎస్ మూర్తి పాల్గుటారని అన్నారు. మాధవ ధార పరిశర ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# 41వ వార్డులో నూతన పింఛన్ల పంపిణీ



కంచరపాలెం : జివిఎంసి 41 వ వార్డు పరిధిలో లబ్దిదారులకు నూతనంగ మంజూరైన పింఛన్లను పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గణబాబు సోమవారం అందజేశారు. ఈ మేరకు 41వ వార్డు అధ్యక్షుడు పెంటకోట త్రినాధ రావు ఆధ్వర్యంలో...

తుమ్మడ పాలెం వద్ద ఏర్పాటు చేసిన పిక్షన్ ల పంపి ణీల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య ప్రజలకు సంహారం అందించాలన్న లక్షంతో వృద్దులు, వికలాంగులు, వితంతవులకు అందిస్తున్న పిక్షన్ లను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్డు పరిది లో మొత్తం 111 మంది లబ్ది దారులకు పిక్షన్ లు అందించమని వివరించారు.

కార్యక్రమంలో టీడీపి నాయకులు కార్తిక్ కుట్ట, అజయ్, నగల అప్పరావు, పి.వి రమణ, జి.నర్సింగ్, జి .తిరుపతి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ నేతలు ధర్నా



అనకాపల్లి : ప్రత్యేక హోదా సాధన కొరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా అనకాపల్లిలో పట్టణ వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మెయిన్‌రోడ్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రధాన ద్వారం నందు వైసీపీ నాయకులు బైటాయించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలతో పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. రాష్ట్రంలో చంద్రబాబు దొంగబాబు , కేంద్రంలో మోడీ పదవిలో ఉన్నంతకాలం ప్రత్యేక హోదాపై ఐదు కోట్ల ఆంధ్రులు పెట్టుకున్న ఆశలు నిరాశ లేనని, కేంద్ర రాష్ట్రాలలో ప్రభుత్వాన్ని గద్దెదించేవరకు, ఉద్యమం కొనసాగుతుందని, వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేసారు. ప్రత్యేక హోదాపై వైసీపీ ఎంపీలు రాజీనామాలు చేస్తే తెలుగుదేశం ఎంపీలు ఢిల్లీలో రాజీనామా చేయకుండా, హై డ్రామాలతో కాలం వెల్లబుచ్చుతున్నారని, వారు అన్నారు. వైసీపీ, లోక్ సభ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాధ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా సాధనకోసం సానుకూల ప్రకటన వచ్చేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా, ఉద్యమాలు కొనసాగిస్తామని తీవ్రతరంచేస్తామని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఇవ్వాలని వైఎస్ఆర్ సిపి అధినేత జగన్మోహనరెడ్డి ముందు నుంచి ధృడమైన సిద్ధాంతంతో ప్రజా ఉద్యమాలతో నేటి వరకు పోరాటం చేసిందని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిఉండే పార్టీ వైఎస్ఆర్ పార్టీయే అని చంద్రబాబు, అవకాశ వాది, రాజకీయలు రాష్ట్రంలో నడుపుతున్నారని, ప్రజలు గమనిస్తు న్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చ రించారు. మోడీ ప్రభుత్వం కావాలనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా కనీసం పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు పోరాటం చేస్తున్నా పట్టించుకోకుండా, ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం చేస్తున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. పట్టణ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, జిల్లా వైసిపి అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, గొర్లి సూరిబాబు, గొల్లవిల్లి శ్రీను, శ్రీధర్‌రాజు, కర్రి సోము నాయుడు, గైపూరి రాజు, నారిపిల్లి చంద్రశేఖర్, పల్లెల శివ, నారి పిల్లి శోభ, లక్ష్మి, మామిడి నూకరాజు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10వతరగతి విద్యార్థుల అపూర్వ కలయిక



సబ్బవరం: సబ్బవరం మండలంలోని రావలమ్మపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1999-2000 సంవత్సరంలో 10వతరగతి చదివిన 55మంది విద్యార్థులు అడ్డూరు గ్రామంలోని మజ్జిగౌరమ్మ ఆలయం ఆవరణలో సమావేశమయ్యారు. సుమారు 18 సంవత్సరాలు తరువాత అందరూ ఒకే చోట కల వడంతో పండగ వాతావర ణంగా నెలకొంది. ఈ సంద ర్భంగా విద్యార్థిలందరూ ఒకరు నొకరు కలుసుకుని నాటి నుండి నేటి వరకు జరిగిన సంఘటనలను గుర్తు చేసుకొని ఆనంద పరవశం పొందారు. ప్రతి సంవత్సరం ఇలాగే కలవాలని తీర్మానం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిడతాడ జోగినాయుడు, జక్కాన అక్కులమ్మ, లెక్కల రాజేశ్వరి, సబ్బవరపు రమణ, కాసు, ఆకుల తాతారావు, వెన్నెల స్వామి, లగుడు నర్సింగరావు, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



ఢిల్లీలో 'వైఎస్సార్‌సీపీ ఎంపీ'లు చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా తూర్పు నియోజకవర్గంలో 3,7,9,17వవార్డుల ఆధ్వర్యంలో 'రిలే నిరాహారదీక్ష' ఇసుకతోట జంక్షన్ వద్ద 3వరోజున జరిగింది. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై దీక్షను నడిపించారు. కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ 'ప్రత్యేక హోదా' ఆంధ్రుల హక్కు అని ప్రతి ఒక్కరూ సాధించుకునే వరకు పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు, విజయచంద్ర, కనకరాజు, యల్లాజి, గిరిబాబు, నీలరెడ్డి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడతాను
## ఆత్మీయ సమావేశంలో పరుచూరి



అనకాపల్లి : ప్రజల కోసం పోరాడతానని, అభిమానులకు నిత్యం అండగా ఉంటానని, గంటా బందువు పరుచూరి భాస్కరరావు ప్రకటించారు. కశింకోట మండలంలో బయ్యవరం ప్రమీళా దేవి గార్డెన్ లో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా నియోజకవర్గం నలుమూలల నుండి విచ్చేసిన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. రాజకీయాలలో అభిమానుల ఆశయాల మేరకు రావడం జరిగిందన్నారు. ఇప్పటికే వచ్చే ఎన్నికలలో పోటీ చేస్తానని ప్రకటించడం జరిగిందన్నారు. దీనికి స్పందించి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మద్దతు ప్రకటించారని చెప్పారు. వారి అందరికి అండగా ఉంటానని తెలిపారు. నన్ను నమ్ముకున్న వారిని విడిచిపెట్టనని అవసరమైతే కార్యకర్తలకోస బలిదానానికి సిద్దంగా ఉన్నారని చెప్పారు. అభిమానుల రుణం తీర్చుకుంటానని చెప్పారు. ఈనెల 25 నుండి పల్లె పల్లెకు పరుచూరి పాదయాత్ర చేపడతానని ప్రకటించారు. రోజుకు నాలుగు గ్రామాల చొప్పున పాదయాత్ర చేపట్టి అక్కడ బస ఏర్పాటుచేసుకుని రోజుకు కార్యకర్తలను అభిమానులను కలుస్తానన్నారు. బహిరంగంగా మద్దతు తెలియజేయకపోయినా అభిమానాన్ని చూపితే చాలని చెప్పారు. 99 నుండి ఇప్పటివరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నానని మీ అండదండలతో ముందు ముందుకు కొనసాగుతానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రొంగలి శ్రీరాంమూర్తి , మజ్జి ప్రసాదరావు, బుదిరెడ్డి చిన్నా, మామిడి చిన్నారావు, పూడి పరదేశినాయుడు, ఒమ్మిరాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ సేవా ఆశ్రమంలో
# బకెట్లు, వాటర్‌కేన్‌లు వితరణ

భీమునిపట్నం : స్థానిక కృష్ణాకోలని లో ఉన్న నవజీవన్ సేవా ఆశ్రమం కు 86 బకెట్లు ,వాటర్ కేన్ లు సత్యసాయి చంద్రాదేవి జయంతి సందర్భంగా ఆ సంస్థ సభ్యులు ఆశ్రమం కు వచ్చి ఆశ్రమ నిర్వాహకులు శ్రీ స్వాతి, పాత్రుడలకు అందజేసారు . అలాగే వెల్లంకి గ్రామంకు చెందిన ఎస్ నాగరాజు కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకులను ఈ ఆశ్రమం లో అనంతరం 86 మంది అనాద బాలబాలికలకు విందు భోజనం ఏర్పాటు చేశారు.

## ప్రత్యేక హోదా కోసం
# కొయ్యూరులో బైక్ ర్యాలీ



కొయ్యూరు : ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో కొయ్యూరులో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆంధ్ర రాష్ట్రంకు ప్రత్యేక హోదా ఇస్తామని, విభజన హామీలన్ని నెరవేర్చుతామని హామీ ఇచ్చిన నరేంద్రమోదీ మాట మార్చి 5 కోట్ల ఆంధ్రులను మోసం చేశారన్నారు. మోదీపై పెట్టుకున్న ఆశలన్ని నీరు కార్చారన్నారు. బిజెపి ప్రభు త్వం ఆంధ్రులకు మోసం చేసిన మన ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయకత్వంలో హోదాను సాధించుకుంటామని నమ్మకం ప్రజల్లో కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీరామ్మూర్తి, ఎంవివి.ప్రసాద్, చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పి.చిట్టిబాబు, శివ రామరాజు, ఎస్‌కె. బషీర్, అనిశెట్టి చిరంజీవి, భాస్కర రావు, మేడిబోయిన చిన్న, వరహాలబాబు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన సంఖ్య. eT-East-WAT-04-2018, తేదీ. 04.04.2018
పని పేరు: పోడవైన రైల్స్ రవాణా చేయుట కొరకు గరివిడి రైల్వే స్టేషన్ వద్ద BRHNEHS వ్యాగన్లను ఎండ్ అన్‌లోడింగ్ రేక్స్ (EUR RAKES)గా మార్చుట.
పని విలువ సుమారు: ₹ 1,68,75,264.66, బయానా: ₹ 2,34,380/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 06 (ఆరు) నెలలు
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 17.05.2018న 1330 గంటలకు
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి పేర్కొన్న మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు
PR-20/J/18-19

# వేసవిలో తాగునీటి కష్టాలు వుండవు

## - ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : విశాఖ దక్షిణంలో ఈ వేసవిలో తాగునీటి కష్టాలు ఉండవని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ బరోసా ఇచ్చారు. వేసవి దృష్టిలో పెట్టుకొని అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. దీంతో పాటు ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరాచేయడం, బోరింగులకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎడాపెడా బోర్లుతవ్వేసి ధనం వృధా చేసుకోవద్దని సూచించారు. త్వరలో యూజీడీ సమస్యలకు చెక్‌పెడుతున్నామని ప్రకటించారు.

డయల్ యువర్ ఎమ్మెల్యేకు 52 వినతులు వచ్చాయని వాటిని వెంటనే పరిష్క రించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడి నాగమణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులపై విజిలెన్స్ దాడులు

## 13 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాదీనం, ఆరు వాహనాలు సీజ్



విశాఖపట్నం : అనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో సోమవారం ఉదయం విజిలెన్స్ అదికారులు రెండు రైస్ మిల్లులపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో నేరుగా పాల్గున్న విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్పీ డి.కొటేశ్వరావు వివరాలు వెల్లడించారు. అనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ బాలాజీ మోడ్రన్ రైస్ మిల్ , శ్రీ సాయి రైస్ మిల్‌లపై ఏకకాలంలో దాడులు నిర్వహించమని వివరించారు. దాడుల్లో బాగంగా ఆరు వాహనాలతో పాటుగా 13 టన్నుల పిడి ఎస్ బియ్యం స్వాదీనం స్వాదీనం చేసుకుంటా మన్నారు . అదేవిదంగా మిల్ నిర్వహకులు చిన్న శ్రావణి, చిన్న సత్యనారయణను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచరిస్తున్నా మన్నారు.

ఈదాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డి.ఎస్ .పి సి.ఎం. నాయుడుతోపాటుగా సి.ఐలు మలికార్జునరావు, శ్రీనివాష్, ఎస్ .ఐ లు రమేష్ , రాజు కమర్షియల్ ట్యాక్స్ అదికారు లు రేవతి, మోహన్, తహశీల్ధార్ సుమబాల తదితరులు పాల్గున్నారు ..

## పెద్దాపురంలో వైఎస్ఆర్‌సిపి సంఘిభావ దీక్ష

# కరువైన ప్రజాస్పందన

పెద్దాపురం : ప్రత్యేక హాదా సాదనకొరకు పార్లమెంట్ సభ్యులు ఢిల్లీలో చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘిభావంగా పెద్దాపురం వైఎస్ఆర్‌సిపి నాయకులు కో ఆర్డినేటర్ తోట సుబ్బారావు నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక ఎంఆర్ఒ కార్యాలయం ఎదురుగ కార్యకర్తలు దీక్ష తలపెట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేకహెూదా సాధించేవరకు వైఎస్ఆర్‌సిపి పోరాటం సాగిస్తుందని, ప్రత్యేక హెూదా ఆంధ్రాల హక్కు అని నినాదాలుచేసారు. రహదారిలో వంటావార్పు చేయడంతో ట్రాఫిక్‌కు కొంతసేపు ఆటంకం ఏర్పడింది. ఈ దీక్ష పట్టణ ప్రజలను ఆకర్షించలేకపోయిందని కార్యకర్తలు ఆవేదన చెందారు. స్థానిక ప్రజలేకాక పార్టీ కౌన్సిలర్ హాజరు కాకపోవడం చర్చనీయాంశం అయింది. ప్రత్యేక హెూదా సాధన కొరకు జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్ర ప్రభంజనంలా చేస్తుంటే పెద్దాపురంలో మాత్రం ఆమరణనిరాహార దీక్షలకు సంఘీభావం తెలపడం నిరాశకు గురైనామని కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాపుగంటి కామేశ్వరరావు, వేదుల సుబ్రమణ్యం, మద్దాలశ్రీను, తోట అప్పారావు, సవర అచ్చిరాజు, ఎన్. శ్రీనివాసు, వి. రామకృష్ణ, కె. శంకరరావు, కె. వెంకటేశ్వరరావు, పి. సూరిబాబు, డి మోహన్, రాంబాబు, వి. సూర్యనారాయణ, కె. ప్రభకర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జనసేన కార్యకర్తల సమావేశం

పిఠాపురం : పిఠాపురం నియోజకవర్గ జనసేన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం సాయంత్రం 5గంటల నుండి స్థానిక మున్సిపల్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు జనసేన నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ కోశాధికారి మారిశెట్టి రాఘవయ్య హజరవుతారని, ఈ సమావేశంలో ప్రత్యేకహోదా, విభజన హామీలకు సంబంధించి ఆందోళన, ఉద్యమాలకు సంబంధించి చర్చ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 7 కేసులు నమోదు

రావులపాలెం : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 7గురుపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. ఆదివారం స్థానిక కెవిఆర్ జంక్షన్ వద్ద నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 7 మందిపై కేసు నమోదు చేసి 6 బైక్లను, ఒక ట్రాక్టరును సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజ్యాంగ హక్కులు అందరూ అనుభవించాలి

## రౌతులపూడి మండలంలో

# 'జాతర' పేరిట 'జూదాలు'

## కోర్టు ఆదేశాలను భేఖాతరు చేస్తున్న జిల్లా పోలీసులు

కాకినాడ/ రౌతులపూడి: తూర్పుగోదావరి జిల్లా రౌతులపూడి మండలంలో పలు గ్రామాల్లో జాతరల పేరిట విచ్చలవిడిగా జూదాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల హైకోర్టు కోడిపందాల నిర్వహణపై తీవ్రంగా స్పందిస్తూ పందాల నిర్వాహకులను అరెస్టు చేయమని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను భేఖాతరు చేస్తూ జిల్లా పోలీసులు కోడిపందాల నిర్వాహకులకు కొమ్ముకాయడం పట్ల గ్రామప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోడిపందాలు, జూదాలు నానాటికీ పెచ్చుమీరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. జూదాలను అరికట్టవలసిన పోలీసులే నిర్వాహకులు ఇచ్చే కాసులకు కక్కుర్తిపడి చట్టాలను తుంగలో తొక్కేస్తున్నారని మండిపడుతున్నారు.

గ్రామ జాతర్ల ముసుగులో రాజకీయ నాయకులు కొంత మంది స్వలాభాపేక్షతతో పందేలు జూదాలు నిర్వహించి కోట్లాది రూపాయలు తమ సొంతం చేసుకొని అమాయక ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుకోవడం అత్యంత హేయమైన చర్యగా మహిళలు కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు జూదాలపై ఉక్కుపాదం మోపాలని పలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

## గ్రంధాలయంలో

# విజ్ఞాన ప్రత్యేక వేసవి శిబిరం



అచ్యుతాపురం : 5 నుండి 15 సంవత్సరాల లోపు చదువుతున్న విద్యార్థులకు స్థానిక గ్రంథాలయంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వేసవి ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నటు& గ్రంథాలయాధికారి డి. కోటేవ్వరరావు సోమవారం విలేకరులకు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఆయన తహశీల్దారు బి. రవికుమార్‌కి, ఎంఇఒ సిఆర్‌కె దేవరాయల్‌కు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం



రావులపాలెం : స్థానిక సోమసుందరరెడ్డి నగర్‌లో గల సరస్వతి శిశుమందిర్‌లో ఆదివారం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసారు. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ వైద్య శిభిరంలో స్థానికంగా గల భవాని మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు జనరల్ సర్జన్, ల్యాపరోస్కోపిక్ సర్జన్ ఎమ్. భీమారెడ్డి తన వైద్య బృందంతో పాల్గొన్నారు. ఈ సేవా శిబిరంలో అన్ని రకముల వ్యాధులపై అవగాహన కల్పించి వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ వైద్య శిబిరంలో బిపి., షుగర్, అవసరమైన వార్కి ఇసిజి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని డాక్టర్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 81 వైద్య పరీక్షలు నిర్వహించగా 32 మందికి ఈసిజి, 40 మందికి బ్లడ్ టెస్ట్‌లు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఈ వైద్య శిబిరంలో ఎస్‌వివిఎస్ రెడ్డి, మేడపాటి సత్యవీర్, చెక్కా సాయిరామ్, మన్యం పర్వత వర్ధనరావులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

అమలాపురం : ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మున్సిపల్ విప్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు నల్లా స్వామిన ాయుడు అన్నారు. కీర్తిశేషులు వాల్మీకి వెంకటేశ్వరి జ్ఞాపకార్థం వారి కుమారుడు వాల్మీకి శంకర్ స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి నల్లా స్వామినాయుడు,ఆర్.నాగభూషణం,యండమూరి శివకేశవ తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక హెూదా సాధనే జనసేన లక్ష్యం

## నియోజకవర్గ కార్యకర్తల సమావేశం



పెద్దాపురం : రాష్ట్ర ప్రజల అభివృద్ధి - సంక్షేమం, భావితరాల భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక హెూదా సాధించడమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని జనసేన పార్టీ రాష్ట్ర కోశాధికారి మారిశెట్టి రాఘవయ్య అన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక మరిడమ్మ అమ్మవారం దేవస్థానం సమావేశం మందిరంల జరిగిన పెద్దాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తల విస్తృత సామవేశం రాఘవయ్య ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం అభివృద్ధి ప్రధాన అంశాలుగా ఉంటయని అన్నారు. తెలంగాణా రాష్ట్ర జనసేన పార్టీ ఇన్‌ఛార్జి చేమూరి శంకర గౌడ్ మాట్లాడుతూ ప్రజలకొరకు పాటుపడుతున్న జనసేన పార్టీని విమర్శించే వారిని వదిలిపెట్టవద్దని ప్రతిశుక్రవారం కోర్టులో హజరయ్యేవారు జనసేనను విమర్శించే నైతిక హక్కులేదని ఘాటుగా హెచ్చరించారు.

పెద్దా పురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ ఈ సామావేశంలో కార్యకర్తలకు కొంత ఇబ్బంది కలిగినందుకు చింతిస్తున్నామని ఆయన విచారం వ్యక్తంచేశారు. రానున్న ఎన్నికలలో జనసేన అఖండ విజయం సాధించడానికి ప్రతికార్యకర్త తమ వంతు సహకారం అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో కార్యకర్తలు, మహిళా కార్యకర్తలుకూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ధర్నా






యానాం : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరంకుశ పాలనపై ఎస్సీఎస్టీ అట్రసిటీ కేసును నీరుగారెంచేందుకు చేస్తున్న ప్రయత్నాలపై కాంగ్రెస్ పార్టీ ధర్నా నిర్వహించారు. సోమవారం ఉదయం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం సమీపంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఒక్కరజు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత డాక్టర్ అంబేద్కర్ సర్కిల్ (పాతబస్టాండ్) బిఆర్ అంబేద్కర్ నిలువెత్తు కాంశ్య విగ్రహానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఎ సిరాజ్దీన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం. సుబ్బారావు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంక్షేమసంఘం అధ్యక్ష కార్యదర్శులు బడుగు బలరాం, లంకా వెంకన్న బాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పి. సూర్యప్రకాష్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసారు. అక్కడ నుండి భారీ ఊరేగింపుగా విష్ణాలయ విధిమీదుగా పరిపాలనాధికారి కార్యాలయానికి చేరుకొని బిజెపి ప్రభుత్వానిక వ్యతిరేకంగా నినాదాలుచేస్తు, ఒక్క రోజు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు పూలమాలలువేసి ధర్నాను ప్రరంభించారు. ఈ ధర్నాను ఉద్దేశించి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఎ సిరాజ్దిన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల స్థితిగతులపై ప్రభావం చూపే చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. నోట్ల మార్పిడివలన దేశం అంతా ప్రజల తీవ్రఅవస్తలు పడ్డారన్నారు. కార్పొరేట్ శక్తులకు భారీ వాహనాలలో నేరుగా ఆర్‌బిఐ నుండి డబ్బు సమకూర్చేరన్నారు. నేటికీ బ్యాంకులలో అకౌంట్ ఉన్న వారికి డబ్బుతీసుకోనే సదుపాయాలను నీరుగారుస్తున్నారన్నారు. అలాగే ఎస్సీఎస్టీ అట్రసిటీ కేసును ఎత్తివేయడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నించిందని ఈ విషయంపై సుప్రీంకోర్టు బిజెపి ప్రభుత్వాన్ని మందలించిన విషయాన్ని గుర్తుచేశారు. అనేక చట్టాలను ఎత్తివేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అనేక కుంభకోణాలలో బిజపి ప్రభుత్వం దోషిగా నిలబడిందన్నారు. బిజెపి నిరంకుశ పాలనపై ప్రజలు ఇప్పటికే తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని బిజెపి ప్రభుత్వం చేస్తున్న విధానం ప్రజలలోకి తీసుకువెళ్ళాలని రానున్న జనరల్ ఎన్నికలలో బిజెపికి తగిన గుణపాఠం చెప్పేలా ప్రజలను చైతన్యం వతం చేయాలని రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతీ కార్యకర్త కృషిచేయాలని కోరారు.

ఈ ధర్నాను మల్లాడి సత్తిబాబు, బి. జోజి, ఎం. బాబూరావు, మాజీ కౌన్సిలర్ కె. పద్మావతి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జి ప్రభావతి, వందలాదిమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతంరం స్థానిక పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు.

# ధరల పతనంతో ఆక్వా రంగం కుదేలు



అమలాపురం : ప్రస్తుత మార్కెట్‌లో ఆక్వా ధరల పతనంతో రైతు కుదేలవుతున్నారని కోనసీమ ఆక్వా పరిరక్షణ సమితి నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. స్థానిక ఎర్రవంతెన వద్ద ఓం ఎంటర్ ప్రైజస్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా వేశంలో వారు మాట్లాడారు. రోజుకో ధర పలకడంతో ఆక్వా రైతును నట్టేటలో కొట్టు మిట్టాడుతున్నాడని వాపోయారు. కొంతమంది ఎక్స్‌పోర్టర్లు ధరలను పతనం చేయడం కారణంగానే ఈ పరిస్థితి నెలకొందని ఆరోపిం చారు. అయితే ఎక్స్‌పోర్టర్లు ఒక ధరను నిర్ణయిం చుకుని తమకు నష్టం లేకుండా ఉండటంతో ధరలను పతనం చేయడం కారణంగా ఆక్వా రైతుకు తీరని నష్టం కలుగుతుందని అన్నారు. ప్రస్తుతం ధర పడిపోవడంతో ఆక్వా రైతు ఉన్న కౌంట్‌కు అంచనా వేసి నష్టాన్ని తగ్గించుకునేందుకు సరుకును అమ్ముకోవడం జరుగుతుందని అన్నారు. ధర తగ్గుముఖంతో మిగిలిన కౌంట్లపై ప్రభావం చూపుతుందన్నారు. ఆక్వా రైతులు అవగాహన చేసుకుని ధర నిలబెట్టుకునేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పూటకో మాట... రోజుకో బాట ఏ మార్కెట్‌లోనూ ఉండదని, ఎక్స్‌పోర్టర్లు ధర తగ్గించాల్సిన అవసరం లేదని, అయితే కొంతమంది ధర తగ్గించడంతో ఆక్వా రైతులకు శాపంగా పరిణమించిందని అన్నారు. ధర విషయమై ఎక్స్‌పోర్టర్ల అసోసియేషన్ దృష్టికి తీసుకువెళతామని అన్నారు.

**ఆక్వా రైతాంగాన్ని ఆదుకోవాలి :**

ప్రస్తుతం ఆక్వా రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేసారు. రోజుకో ధర కాకుండా చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆక్వా రంగ పరిరక్షించకుంటే క్రాఫ్ హాలిడే పాటించే పరిస్థితులు నెలకొంటాయని హెచ్చరించారు. ఎక్స్‌పోర్టర్లు ఫిక్స్‌డ్ రేటు చేసి విక్రయాలు చేస్తూ ఆక్వా రైతుకు నష్టం చేకూరుతున్నారు. ఈ రంగంపై లేబర్, ఎలక్ట్రికల్ అనేక రంగాలవారు ఉపాధి అవకాశాలు పొందుతున్నారని, క్రాఫ్ హాలిడే పాటించే అవకాశమొస్తే వారికి కూడా ఉపాధి కోల్పోయి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. వారానికి ఒక ధర ఇవ్వడం ద్వారా ఆక్వా రైతుకు భరోసా ఉంటుందని అన్నారు. ఈ రంగం పరిరక్షణతో ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతుందన్నారు. కాగా, ఇటీవల డీజిల్ ధరలు పెరుగుదల...విద్యుత్ కోతలు, లోవోల్టేజి సమస్యలతో ఆక్వా రైతుకు పుండి మీద కారం చల్లినట్లయ్యిందని ఆక్వా రైతు సంఘ నాయకులు త్సవటపల్లి నాగభూషణం ఆవేదన చెందారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలతో లక్షలాది రూపాయలు నష్టపోయారని, అధికారులలో సమన్వయ లోపం... అవగాహనా రాహిత్యం కారణంగా తమకు ఇబ్బందులు తలెత్తాయని ఆరోపించారు. సమస్య పరిష్కరించకుంటే సంబంధిత శాఖామంత్రి దృష్టికి తీసుకువెళతామని అన్నారు. ఈ సమావేశంలో ఆక్వా రైతు సంఘ నాయకులు త్సవటపల్లి నాగభూషణం, దాట్ల పృధ్వీరాజు, అల్లూరి రమేష్‌రాజు, త్సవటపల్లి శ్రీనివాసరావు, పి.వి.దుర్గరాజు, దెందుకూరి సత్తిబాబురాజు, నడింపల్లి సూరిబాబురాజు, గుంటూరు బాలరాజు, దంతులూరి బాలరాజు, గోపీరాజు, ముడిదొడ్డి సత్యనారాయణ, నిమ్మకాయల దేవీ వెంకటరమణ, గంద్రుతు మురళి, అన్నపూర్ణ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# లోయలో పడిన బస్సు

ప్రాణాలు కోల్పోగా, గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన బస్సులోని విద్యార్థులంతా ఐదో తరగతి లోపు వారేనని సమాచారం. పాఠశాల నుంచి కాసేపట్లో ఇంటికి తిరిగి వస్తారనుకున్న చిన్నారులకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న తల్లిదండ్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తమవారి క్షేమ సమాచారాన్ని తెలుసుకొనేందుకు ఘటనా స్థలికి, ఆస్పత్రికి పరుగులు తీశారు.

ఘటనపై సీఎం ఆరా..

పాఠశాల బస్సు ప్రమాదం గురించి తెలుసుకున్న హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జయరాం ఠాకూర్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. సహాయక చర్యలు చేపట్టడంపై దిశానిర్దేశం చేశారు. న్యాయ విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

## ఎంపీల పోరాటంపై బాబు ప్రశంసలు

జిల్లాల వారీగా అఖిల పక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. నియోజకవర్గాల వారీగా సైకిల్ యాత్రలు నిర్వహించాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు. ఢిల్లీలో టీడీపీ ఎంపీల పోరాటంపై సీఎం ప్రశంసలు కురిపించారు. జాతీయ స్థాయిలో ఎంపీల పోరాటం అందరి దృష్టిని ఆకర్షించిందని అన్నారు.

రెండు మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీల బస్సు యాత్ర ఉంటుందని చెప్పారు. అవినీతి, హత్యా రాజకీయాలకు పాల్పడినవాళ్లు రాష్ట్ర రాజకీయాల్లో ఉన్నారన్న చంద్రబాబు వాళ్లు కేంద్రంతో కుమ్మక్కై టీడీపీపై కుట్రపన్నారని ఆరోపించారు. నమ్మకద్రోహం, కుట్ర రాజకీయాలను తిప్పి కొట్టాలని చంద్రబాబు చెప్పారు. వ్యూహ కమిటీలో మంత్రులు కళా వెంకట్రావు, లోకేష్, యనమల, అచ్చెన్న, సోమిరెడ్డి, కాల్వ, ఎమ్మెల్సీలు టీడీ జనార్థన్, వీవీవీ చౌదరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని, నిరుద్యోగ భ ృతి ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే ఈనెల 11న జ్యోతిరావుపూలే, 14న అంబేద్కర్ జయంతి, 20న దళిత తేజం కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

టీడీపీ ఎంపీలందరూ ఢిల్లీ నుంచి రావాలి

ఢిల్లీలో ఉన్న టీడీపీ ఎంపీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉద్యమిస్తున్న ఎంపీలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అనంతరం ఆయన వారితో మాట్లాడుతూ ఢిల్లీ నుంచి టీడీపీ ఎంపీలందరూ రావాలని ఆదేశించారు. ఏపీకి అన్యాయం జరిగిందనే విషయం టీడీపీ ఎంపీల నిరసనలతో జాతీయస్థాయిలో అందరూ గుర్తించారని తెలిపారు. నేటి సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుందాని ఎంపీలకు చంద్రబాబు సూచించారు.

## గుంటూరు జిల్లాలో గోవిషాదం

నల్గొండ జిల్లా నేరేడుచర్లకు చెందిన ఓ రైతు మేత కోసమంటూ 100 ఆవుల మందను గురజాల తీసుకువచ్చాడు. ఇవాళ పొలంలో మొక్కజొన్న పంట తీశాక వచ్చిన పిలకలను తిని ఆవులు అస్వస్థతకు గురయ్యాయి. 56 ఆవులు ఘటనా స్థలంలోనే మ ృతిచెందగా... మిగతావి అనారోగ్యంతో బాధపడుతున్నాయి. ఘటనకు స్పష్టమైన కారణం తెలియాల్సి ఉంది. మొక్కజొన్న పంటపై గతంలో జల్లిన పురుగుల మందు అవశేషాలు ఆవుల మ ృతికి కారణమా? లేక మొక్కజొన్న పిలకలు తినడం వల్ల మ ృతిచెందాయా? అనే విషయాన్ని పశు సంవర్ధక శాఖ అధికారులు పరిశీలిస్తున్నారు. ఒకేసారి 56 ఆవులు చనిపోవడంతో 10 లక్షల రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని పెంపకందారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## చిల్లిగవ్వైనా ఇవ్వరు

మాయలో పడ్డారని సీపీఐ నేత నారాయణ ఎద్దేవా చేశారు. వారు ఎంత కాకా పట్టినా కిందపడి పొర్లాడినా ఏపీకి మోదీ చిల్లిగవ్వ కూడా ఇవ్వరని ఆయన విమర్శించారు. నాలుగేళ్లుగా బీజేపీతో పొత్తు పెట్టుకొని టీడీపీ సాధించిందేమీ లేదని, అలాగే ప్రతిపక్ష పార్టీ వైసీపీ కూడా ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో లేదని ఆయన దుయ్యబట్టారు. ఏపీలో అధికార, ప్రతిపక్షాలు ప్రజలకు అన్యాయం చేశాయని మండిపడ్డారు. బీజేపీ సహా మద్దతు ఇస్తున్న నేతలను అడ్డుకుంటామని నారాయణ అన్నారు.

## విమర్శలు మాని పోరాటానికి కలిసి రండి

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎక్కడా రాజీ పడకుండా రాష్ట్రం నుంచి దిల్లీ వరకు పోరాటం చేస్తున్నారన్నారు. విశాఖలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి, వైకాపా ఉచ్చులో పడ్డారని రాష్ట్ర భాజపా అధ్యక్షుడు హరిబాబు వ్యాఖ్యానించడం అసంబద్ధమన్నారు. భాజపా అన్ని విధాలా రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. ప్రధానిని కలిసేందుకు వెళ్తున్న ఎంపీలను లాక్కెళ్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా పోరాడుతున్నవారి పట్ల ఈ రకంగా ప్రవర్తించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా భాజపా నేతలంతా కలిసి రావాలని.. ముందుగా వారు రాష్ట్ర వాసులన్న అంశాన్ని గుర్తించుకొని వ్యవహరించాలని కోరారు.

## పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి చుక్కెదురు...!

ఎన్నికల సంఘం నేత ృత్వంలో జరుగుతాయి. పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది కోసం ఎన్నికల సంఘం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వంపైనే ఆధారపడుతుంది. రాష్ట్రం ప్రభుత్వం కేంద్రాన్ని సాయం కోరనిదే... కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తన దళాలను మోహరించే అవకాశం లేదు. కాగా పంచాయతీ ఎన్నికల్లో కేవలం రాష్ట్ర పోలీసుల సేవలను మాత్రమే వినియోగించుకునేందుకు మమత ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. అయితే రాష్ట్ర పోలీసులు తటస్థ వైఖరితో ఉంటారా అన్న దానిపై బీజేపీ సహా ప్రతిపక్షాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

## పోలవరం ప్రాజెక్టు సగం పూర్తి

అధికారులు తెలిపారు. కుడి ప్రధాన కాలువ 89.10 శాతం, ఎడమ ప్రధాన కాలువ 58.30 శాతం పూర్తి అయ్యిందని, అలాగే 71.10% మేర స్పిల్ వే, స్పిల్ చానల్ తవ్వకం పనులు పూర్తయ్యాయనీ సమీక్షలో అధికారులు వెల్లడించారు. 13.80% వరకు స్పిల్ వే, స్పిల్ చానల్ కాంక్రీట్ పనులు పూర్తయ్యాయన్నారు. వీటితో పాటు 79.40% డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యిందని చెప్పారు. జెట్ గ్రౌంటింగ్ 58.06%, రేడియల్ గేట్ల ఫ్యాబ్రికేషన్ 58% పూర్తి అయ్యినట్లు సమీక్షలో సీఎంకు అధికారులు తెలిపారు.

## పోరుబాట వీడేది లేదు

రాజధానిలో ఒక్కసారిగా హీట్ పెంచిన ఎంపీలు సోమవారం మహాత్మాగాంధీ సమాధి రాజ్‌ఘాట్ వద్ద శాంతియుత నిరసన చేపట్టారు. ఉదయం ప్రత్యేక బస్సులో రాజ్‌ఘాట్‌కు చేరుకున్న ఎంపీలు జాతిపితకు నివాళులర్పించారు. ప్రత్యేక హోదా సాధనకు శాంతియుత మార్గంలో నిరసన చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ సుజనాచౌదరి మాట్లాడుతూ.. ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ చేపట్టిన శాంతియుత పోరాట బాటలోనే తాము పోరాడుతామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి దక్కాల్సిన ప్రయోజనాలు దక్కేవరకు పోరుబాట విడిచేది లేదని స్పష్టం చేశారు.

విభజనతో ఏర్పడిన నష్టాన్ని పూడ్చాల్సిన బాధ్యత కేంద్రానిదేనని ఎంపీలు స్పష్టం చేశారు. రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టేలా కేంద్రం వ్యవహరించకూడదన్నారు. విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని మాత్రమే తాము అడుగుతున్నామన్నారు.

## పాదయాత్రలో హోదా ప్రతిధ్వని

దమ్ము, ధైర్యం చంద్రబాబుకు ఉందా? అని వినీత అనే విద్యార్థిని ప్రశ్నించిన తీరు అక్కడున్న వారిని మంత్రముగ్ధుల్ని చేసింది. ఇలా అనేక మంది విద్యార్థినులు ముఖ్యమంత్రి తీరును ఎండగట్టారు. హోదా సాధించే వరకు విశ్రమించబోమని, జగన్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. పాదయాత్ర కొవెవరం చేరుకున్నప్పుడు పలువురు విద్యార్థులు జగన్‌ను కలిసి ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం పడుతున్న ఇక్కట్లను ఏకరవుపెట్టారు. చదువు మధ్యలోనే ఆగిపోయిందని ఒకరు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో నిమిత్తం లేకుండా డబ్బు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకెళ్లాలంటూ కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతున్నాయని మరొకరు, బయోమెట్రిక్, ఆధార్ అనుసంధానం పేరిట పథకానికి కొర్రీలు వేస్తున్నారని ఇంకొకరు వివరించారు. ఇలాగైతే పేద పిల్లలు ఎలా చదువుకోవాలని కన్నీటిపర్యంతమయ్యారు. దీనికి జగన్ స్పందిస్తూ.. తమ ప్రభుత్వం రాగానే ఇటువంటి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సోమసుందరపాలెం క్రాస్ వద్ద కొందరు మహిళలు ఆరోగ్యశ్రీ అమలుకాని తీరును వివరించారు. ఆటోనగర్ విస్తీర్ణం పెంచాలని, ఎస్సీలకు ఇచ్చిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని జగన్ దృష్టికి తెచ్చారు. కలుషిత నీటితో ఇక్కట్లు పడుతున్నామని కొలకలూరు వాసులు జగన్‌కు విన్నవించారు. పసుపు పంటకు గిట్టుబాటు ధర లేదని కొలకలూరుకు చెందిన నాగిరెడ్డి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. అందరి సమస్యలను ఓపిగ్గా వింటూ, ధైర్యం చెబుతూ.. త్వరలోనే మంచి రోజులు వస్తాయని భరోసా ఇస్తూ జననేత ముందుకు సాగారు.

# అధికారులంతా సమిష్టి కృషితో ఫలితాలు సాధించాలి

- గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలి
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వర్క్‌షాప్‌లు నిర్వహించాలి
- సంపూర్ణ ఒడిఎఫ్ జిల్లాగా విశాఖను తీర్చిదిద్దండి
- ప్రతీ ఒక్కరికీ అభినందనలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు




విశాఖ సిటీ: అధికారులందరూ సమిష్టి కృషితో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలలో అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలను సాధించగలిగామని ప్రతీ ఒక్కరికీ తన అభినందనలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, ముఖ్యమంత్రి హామీలు, బయోమెట్రిక్ హాజరు, ఈ-ఫైల్స్, ఒడిఎఫ్ తదితర అంశాలపై సమీక్షించారు. సంక్షేమ కార్యక్రమాలతో మనం ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళుతున్నామన్నారు. పాఠశాల భవనాలు, పంచాయితీ భవనాలు, అంగన్వాడీ భవనాలు స్మశాన వాటికలు, సిమెంటు రోడ్లు, డ్రైవేజి, త్రాగునీరు తదితర కార్యక్రమాలలో అందరం ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళుతున్నామన్నారు. వ్యవసాయంలో కాస్ట్ ఆఫ్ ప్రొడెక్షన్‌ను తగ్గించగలిగామన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకున్నామన్నారు. అధికారులు వారి కార్యాలయంలో అందుబాటులో వుండి మీకోసంలో వచ్చిన సమస్యలను సత్వరంగా పరిష్కరించాలన్నారు. వ్యవసాయంలో ఎక్కడా లేని విధంగా ప్రగతిని సాధించగలిగామన్నారు. మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాలలో గర్భిణీలు, చిన్నారులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అన్ని పంచాయితీలలోను న్యూట్రీగార్డెన్స్‌ను పెంచాలన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలపై వర్క్ షాప్‌లను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కలిగించాలన్నారు. ఒడిఎఫ్‌కు సంబంధించి ఏప్రిల్ నెలాఖరు లోపల పూర్తి చేసి రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపాలన్నారు. అన్ని కార్యాలయాలలోను బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలన్నారు. ప్రతీ పథకం అమలుకు సంబంధించి ఒక ప్రత్యేక ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జి. సృజన మాట్లాడుతూ ఒడిఎఫ్‌కు సంబంధించి 91.3 శాతం పూర్తయ్యాయని, మైదాన ప్రాంతంలో 7 వేలు, గిరిజన ప్రాంత మండలాలలో 2 వేలు, పెండింగ్‌లో ఉన్నాయని, ఈ నెలాఖరు నాటికి సంపూర్ణ ఒడిఎఫ్ జిల్లాగా చేస్తామని ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ 2 డాక్టర్ సిరి, జెడ్‌పి సిఇఓ జయప్రకాష్ నారాయణ్, మండల ప్రత్యేకాదికారులు పాల్గొన్నారు.



## ఏపీకి ప్రత్యేక హెూదా సాధించడమే వైకాపా లక్ష్యం



గాజువాక: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా సాధించడమే ప్రధాన లక్ష్యంగా వైకాపా పోరాటం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, జిల్లా వైకాపా అధ్యక్షుడు తైనాల విజయకుమార్ పేర్కొన్నారు. గాజువాక కూడలిలో నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్ నుంచి బిహెచ్‌పివి వరకు నిర్వహించిన పాదయాత్రలో తైనాల విజయకుమార్ పాల్గొన్నారు. గాజువాక కూడలిలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ నిరాహార దీక్షలో తైనాల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హెూదా రావడం ఖాయమని అన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా సాధించడంలో తెదేపా ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని విమర్శించారు. నాలుగున్నర సంవత్సరాలుగా తెదేపా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు నెరవేరని హామీలనిచ్చి మోసం చేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనికి మూల్యం చెల్లించక తప్పదని ధ్వజమెత్తారు. ప్రత్యేక హెూదా సాధనకు, విశాఖకు ప్రత్యేక రైల్వేజోన్ సాధనకు వైకాపా నిరంతరం పోరాటం చేస్తుందని, అందులోని భాగంగా తమ పార్టీ ఎంపీలు రాజీనామాలు చేసి, ధర్నాలు, నిరాహారదీక్షలు, పోరాటాలు చేస్తున్నారని అన్నారు.

రాష్ట్రంలోని ప్రజలందరూ వైకాపా వైపే ఉన్నారని, భవిష్యత్‌లో జరుగబోయే ఎన్నికలలో వైకాపాకే పట్టం కడతారని, వైకాపా అధ్యక్షుడు వైయస్ జగన్ ముఖ్యమంత్రి ఖావడం తథ్యంమని జోశ్యం చెప్పారు. ఏపీకి ప్రత్యేక హెూదా, విశాఖకు ప్రత్యేక రైల్వే జోన్ సాధించేవరకు వైకాపా పోరాటం ఆగదని అన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వైకాపా నాయకులు మర్డపూడి పరదేశి, రెడ్డి జగన్నాధం, బొడ్డు నరశింహపాత్రుడు, వెంకట రమణ, పల్లా చినతల్లి, సౌకత్ ఆలీ, మనీషా బేగం, రోజా రాణి, కటికల కల్పన, కుమారి, శాంతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి తెదేపాతోనే సాధ్యం



గాజువాక: రాష్ట్రాభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని పశ్చిమ తేదేపా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి. గణబాబు పేర్కొన్నారు. సోమవారం పారిశ్రామిక ప్రాంతంలోని జీవీయంసీ 48, 49వ వార్డులలో అర్హులలైన వితంతువులకు, వికలాంగులకు, వృద్ధులకు కొత్తపింఛన్లను ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా అందజేసారు. మల్కాపురం ప్రకాష్‌నగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గణబాబు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమమే తెదేపా ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిషలు కష్టబడుతున్నారని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జిసోమేష్, ఉపాద్యక్షులు మజ్జిమాలినాయుడు, నాయకులు కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

# జిల్లా జర్నలిస్టుల సహకారం మరువలేనిది

## డిప్యూటీ డైరక్టర్ బాబ్జీకి వీజేఎఫ్ ఘన సత్కారం



విశాఖపట్నం: తన విధి నిర్వహణలో విశాఖ జిల్లా జర్నలిస్టులు అందించిన సహకారం మరువలేనిదని ఐఅండ్ పీఆర్ డిప్యూటీ డైరక్టర్ ఎ.బాబ్జీ అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో అసిస్టెంట్ డైరక్టర్‌గా విధులు నిర్వహించిన బాబ్జీకి ఇటీవలే డిప్యూటీ డైరక్టర్‌గా ప్రభుత్వం పదోన్నతి కల్పించి విజయవాడకు బదిలీ చేసింది. ఈ సందర్భంగా సోమవారం వైజాగ్ జర్నలిస్ట్‌ఫోరం (వీజేఎఫ్) ఆధ్వర్యంలో బాబ్జీని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ తనకు వైజాగ్ జర్నలిస్ట్ ఫోరంతో విడదీయరాని అనుబంధం ఏర్పడిందని, నాలుగు దశాబ్దాలు వీజేఎఫ్ ప్రస్థానంలో పలువురు సీనియర్ జర్నలిస్ట్‌లు, సభ్యులు తనకు సంపూర్ణ సహకారం అందించారన్నారు. నాలుగు విడతలు వీజేఎఫ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించానన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ బాబ్జీకి పదోన్నతి లభించడం సంతోషదాయకమన్నారు. బదిలీపై విజయవాడ వెళ్లినా తమ సహకారం ఎప్పటికీ వుంటుందన్నారు. వీజేఎఫ్‌కు తమ జర్నలిస్ట్‌ల సంక్షేమానికి బాబ్జీ అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. వీజేఎఫ్ కార్యదర్శి ఎస్.దుర్గారావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమంకు బాబ్జీ ఎంతో కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ ఉపాధ్యక్షులు నాగరాజుపట్నాయక్, పి.నానాజీ, కోశాధికారి పీఎన్ మూర్తి, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గ సభ్యులు ఈశ్వరరావు, దివాకర్, గయాక్, మాధవరావు, శేఖరమంత్రి, పలువురు వీజేఎఫ్ సభ్యులు, జర్నలిస్టులు , మరియు సమాచార శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## వండర్ వరల్డ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మంత్రి గంటా

విశాఖ సిటీ: సాగరతీరంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్ హ్యాండిక్రాఫ్ట్ ఫెయిర్ వండర్ వరల్డ్ ఎగ్జిబిషన్‌ను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. బాహుబలి చిత్రంలోని వివిధ ఘట్టాలు, పాత్రలు, మహిష్మతి సామ్రాజ్యకోట ద్వారం నమూనాతో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌ను మంత్రి తిలకించారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన ప్రపంచ వింతలైన పిరమిడ్స్, ఈఫిల్ టవర్, తాజ్ మహల్, స్టేట్యూ ఆఫ్ జీసెస్, లివింగ్ టవర్ తదితర ఏడు నమూనాలను వీక్షించి మంత్రి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఉమామహేశ్వర రావుతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కామన్వెల్త్‌లో
# భారత్‌కు పతకాల పంట
## 9 పసిడి, 4 రజతాలు, 5 కాంస్యాలు
## మూడో స్థానంలో భారత్



గోల్డ్‌కోస్ట్: కామన్వెల్త్ గేమ్స్‌లో భారత షూటర్లు తమ హవా కొనసాగిస్తున్నారు. ఆదివారం మహిళా షూటర్లు 10మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో స్వర్ణ, రజత పతకాలు సొంతం చేసుకుంటే సోమవారం పురుషులు స్వర్ణ, కాంస్యాలు దక్కించు కున్నారు.

సోమవారం పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో జీతూరాయ్ స్వర్ణం గెలుచుకోగా ఇదే ఈవెంట్‌లో ఓమ్ మితర్వాల్ కాంస్యంతో సరిపెట్టుకున్నాడు. ఆసీస్ షుటర్ కెర్రీ బెల్ రెండో స్థానంలో నిలిచాడు. అలాగే మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో మెహులి ఘోష్, అపూర్వి చండేలా రజత, కాంస్య పతకాలను సొంతం చేసుకున్నారు.

పురుషుల 105 కేజీల వెయిట్ లిఫ్టింగ్ ఈవెంట్‌లో ప్రదీప్ సింగ్ మొత్తం 360 కేజీలు ఎత్తి రెండో స్థానంలో నిలిచి రజతంతో సరిపెట్టుకున్నాడు. ఇప్పటి వరకు గెలిచిన పతకాలతో భారత్ పతకాల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ అగ్రస్థానాల్లో ఉన్నాయి.





**భారత్ ఖాతాలోకి తొమ్మిదో స్వర్ణం**
**టేబుల్ టెన్నిస్‌లో స్వర్ణం**

ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో ఉత్సాహంగా జరుగుతోన్న కామన్వెల్త్ క్రీడా పోటీల్లో భారత క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. వరుస పతకాలు సాధిస్తూ అదరహో అన్పిస్తున్నారు. తాజాగా భారత్ ఖాతాలోకి మరో పసిడి పతకం వచ్చి చేరింది. టేబుల్ టెన్నిస్ పురుషుల జట్టు స్వర్ణం కైవశం చేసుకుంది. తుదిపోరులో భారత జట్టు నైజీరియాపై 3-0 తేడాతో విజయం సాధించింది. ఈ మెగా టోర్నీలో భారత్‌కు ఇది తొమ్మిదో స్వర్ణం కావడం విశేషం. సోమవారమే భారత్ రెండు స్వర్ణాలు సాధించింది. తొమ్మిది పసిడి, నాలుగు రజతాలు, ఐదు కాంస్యాలతో మొత్తం 18 పతకాలు సాధించిన భారత్ మూడో స్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మొదటి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

## కేంద్రం తప్పుడు విధానాలతో
# ఆంధ్రప్రదేశ్‌కు ఈ దుస్థితి

**ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త సనపల చంద్రమౌళి**




మాధవధారః ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా కల్పించాలని డిమాండ్ చేస్తు 12వ వార్డు శంకర్ మఠం రోడ్డులో గల కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఇన్‌కమ్‌టాక్స్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి అద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విదానాలను వ్యతిరేకిస్తు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తప్పుడు నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ఇటువంటి దుస్థితి పట్టిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రచార కమిటి అధ్యక్షుడు బర్కత్ అలీ, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు రోయ్యి వెంకట రమణ, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి అళ్ళ శివగణేష్, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు హేమంత్‌కుమార్, ముత్యం సూర్యరావు, కెవి.బాబా, కట్టూమూరి సతీష్, బొడ్డేటి నాగు, సారిపల్లి గోవింద్, పైడి రమణ, దుప్పలపూడి శ్రీనివాస్, గుజ్జు వెంకటరెడ్డి, చల్లా ఈశ్వరరావు, కాయితపైడి రత్నాకర్, పైడి కృష్ణరావు, పొన్నాడ అప్పారావు, హరిపట్నాయక్, సిద్దార్ధ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పింఛన్ల పంపిణీ

పేదవారి సంక్షేమమే టీడీపీ పరమావధి
దీనితో ఆర్థిక స్థితిగతులు కొంత మేరకు మెరుగు పడతాయి

- డెక్కతిపాలెంలో కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన
- రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు



భీమునిపట్నంః భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో మంత్రి గంటా శ్రీనివాసరావు భీమిలి మండలంలో ఉన్న 21 గ్రామపంచాయతీలలో అర్హులైన వారికి సోమవారం నూతన ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఫించన్లతో పేదవారికి ఆర్థిక స్థితిగతులు కొంత మేరకు మెరుగు పడతాయని ఆయన భరోస ఇచ్చారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమమే పరమావధిగా నిరంతరం కృషిచేస్తు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించే దిశగా ముందుకు సాగుతున్నారని, అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందేలా తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండలాభివృద్ధి అదికారి ఎం.హరిప్రసాదరావు, విస్తరణాధికారి కుమార్, భీమిలి వ్యసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు, భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు, భీమిలి మండల ఎం.పీ.పీ యరబాల కృష్ణ వేణి అనిల్ ప్రసాద్, జడ్పీటీసీ సరగడ అప్పారావు, మాజీ ఎం.పి.పి.గాడు వెంకటప్పడు, విశాఖ జిల్లా రూరల్ తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, పంచా యతీ సెక్రెటరీలు, వి.ఆర్.ఓలు సర్పంచులు, ఎం.పి.టి.సి.లు పాల్గొన్నారు.

**డెక్కతిపాలెంలో కమ్యూనిటీహాలు శంకుస్థాపన**

భీమునిపట్నం భీమిలి డివిజన్‌లో డెక్కతిపాలెంలో 25 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి మంత్రి గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ విజయ్ బాబు, భీమిలి వ్యసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు, భీమిలి మండల ఎంపీపీ యరబాల కృష్ణ వేణి అనిల్ ప్రసాద్, జడ్పీటీసీ సరగడ.అప్పారావు, మాజీ ఎం.పి.పి.గాడు వెంకటప్పడు, విశాఖ జిల్లా రూరల్ తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా. నూకరాజు, గాడు. అప్పలనాయుడు,జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు, భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా. నూకరాజు, టీడీపీ నాయకులు పి.యోగి, బొండా. నరసింహమూర్తి, గిడుతూరి. శ్రీనివాసరావు, కాసరపు నాగరాజు, ఎస్.సూర్యనారాయణ, కనకల అప్పలనాయుడు, మారోజు. సంజీవ్, ఎస్, జోగారావు, కె.అప్పన్న, జి.పొలిరాజు, వి.కోదండ, తదితరులు పాల్గొన్నారు.

## భాజపా తీరు వ్యతిరేకిస్తూ
## రాహుల్‌గాంధీ నిరాహార దీక్ష



దిల్లీ: దళితులపై దాడులు, భాజపా ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సోమవారం నిరాహార దీక్షకు దిగారు. వివిధ అంశాలపై అధికార భాజపా దుష్ప్రచారాలకు నిరసనగా, విభజన రాజకీయాలను వ్యతిరేకిస్తూ, సమాజంలో శాంతి సామరస్యాలను కోరుతూ ఈనెల 9న అన్ని రాష్ట్రాల రాజధానులు, అన్ని జిల్లాల కేంద్రాల్లో తమ పార్టీ కార్యకర్తలు దీక్ష చేపడతారని కాంగ్రెస్ గతవారం పార్లమెంట్ సమావేశాల అనంతరం ప్రకటించింది. ఇందులో భాగంగా సోమవారం దిల్లీలోని రాజ్‌ఘాట్‌లో రాహుల్ దీక్షలో పాల్గొన్నారు.

దీక్షకు ముందు రాజ్‌ఘాట్‌లోని జాతిపిత మహాత్మాగాంధీ సమాధి వద్ద రాహుల్ నివాళులర్పించారు. అనంతరం దీక్షలో పాల్గొన్నారు. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు మల్లికార్జున్ ఖర్గే, షీలా దీక్షిత్, అశోక్ గెహ్లాట్, అజయ్ మాకెన్ తదితరులు దీక్ష చేపట్టారు.

ఇదిలా ఉండగా ఈ ఆందోళనలకు కాంగ్రెస్ వివాదాస్పద నేతలు జగదీశ్ టైట్లర్, సజ్జన్ కుమార్‌లను దూరం పెట్టారు. దీక్ష నిమిత్తం రాజ్‌ఘాట్ వద్దకు చేరుకున్న జగదీశ్‌ను అక్కడి నుంచి వెళ్లిపోవాలని చెప్పినట్లు సమాచారం. జగదీశ్, సజ్జన్‌లు 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో నిందితులుగా ఉన్నారు. వారు దీక్షలో పాల్గొంటే ప్రజల్లోకి వ్యతిరేక సంకేతాలు వెళ్లే అవకాశాలున్నాయని కాంగ్రెస్ భావించినట్లు తెలుస్తోంది.

## హామీలు నెరవేర్చండంటే
## ఎందుకంత కోపం?



అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీపై ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖమంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నాలుగేళ్ల లో కేంద్ర ప్రభుత్వం దేశం లోని పేదలు, మధ్యతరగతి ప్రజలకు చేసిందేమీ లేదని, ఆయనవి మాటలే తప్ప చేతలు శూన్యమని రుజువైందని విమర్శించారు. భాజపా బలపడటం చూసి తెదేపా భయపడుతోందని అని అనడం హాస్యాస్పదమని యనమల పేర్కొన్నారు. ఏపీలో 2014లో వచ్చిన ఓట్లతో పదోవంతు కూడా భాజపాకు రావన్నారు. నాటకాల్లో భాజపాది అందెవేసిన చెయ్యి అని దుయ్యబట్టారు. ఏపీని, తెదేపాను విమర్శించడానికే జీవీఎల్‌ను రాజ్యసభకు పంపినట్లు ఉన్నారని మండిపడ్డారు. చట్టంలోని 19 అంశాలు, 6 హామీలు అమలు చేయండి అంటే ఎందుకంత కోపం? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌కు తొలి ఏడాది ప్రత్యేక హోదా ఇస్తామని, రెండో ఏడాది హోదాపై పరిశీలన చేస్తామని, మూడో ఏడాది ప్రత్యేక ఆర్థిక సాయం చేస్తామని చెప్పి దానికి చట్టబద్ధత ఇచ్చేందుకు మరో ఆరు నెలలు తీసుకున్నారని విమర్శించారు. ఇప్పుడేమో స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) అంటున్నారని మంత్రి మండిపడ్డారు.

ప్రత్యేక హోదా అడిగితే ఎస్పీవీ అంటారా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. హోదా ఇవ్వలేమని చెప్పడానికే మూడేళ్లు పట్టిందా? ఎస్పీవీ అని చెప్పడానికి మరో నాలుగేళ్లు తీసుకుంటారా? అని ప్రశ్నించారు. అన్నీ ఇస్తే ఏపీ అగ్రగామి రాష్ట్రం అవుతుందనే భయం భాజపాకు ఉందన్నారు. చేసిన అన్యాయానికి భాజపా తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

## ప్రధానమంత్రి కౌశల్ కేంద్ర పథకంతో
# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు



కంచరపాలెం: నిరుద్యోగ యువతకు ఉపాది అవకశాలు కల్పిచాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కౌశల్ కేంద్ర పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని ఎం .పి కంబంపాటి హరిబాబు అన్నారు . ఈమేరకు మర్రిపాలెం 40వ వార్డు జ్యోతి నగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వృత్తి విద్య నైపుణ్యత శిక్షణ కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంబించారు . ఈ సందర్బంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు సహకరం అందించే విదంగా కౌశల్ కేంద్ర పథకం ద్వార వివిద రంగాలపై 18 సంవత్సరాలు నిండిన నిరుద్యోగ యువ , యువకులకు ఐ .సి.ఎ, ఈ .డి.యు స్కిల్స్ ప్రైవేటు లిమిటెడ్ వృత్తి విద్య నైపుణ్యత శిక్షణ కేంద్రంలో ఉచితంగా శిక్షణను అందించడం తో పాటుగా పలు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ అవకశాలు కల్పించడం జరుగుతుందన్నారు . ఇప్పటికే ఆంద్ర రాష్ట్రం లో ఐదు కేంద్రలను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ఏలూరు, కాకినాడ నగరాలలో వృతి నైపుణ్యత శిక్షణ కేంద్రలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . అందులో గత ఏడాది నెల్లూరులో మొబైల్ ఫోన్ ల తయారి కేంద్రంలో ఆరు వందల మంది యువతులు కౌశల్ కేంద్ర పథకం కింద శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించారని అన్నారు. శిక్షణ కేంద్రం చైర్మన్ నరేంద్ర శ్యామిక్ మాట్లడుతూ ప్రధానమంత్రి కౌశల్ కేంద్ర పథకం లో బాగంగా ఐ .సి.ఎ, ఈ .డి.యు స్కిల్స్ ప్రైవేటు లిమిటెడ్ ద్వార నిరుద్యోగ యువతి, యువకులకు ఉచితంగా షోరూమ్ హోస్టస్, కస్టమర్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యుటివ్, ఆటో మోటివ్ సర్వీస్ టెక్నీషియన్, మొబైల్ హార్డ్‌వేర్ రిపేర్ టెక్నీషియన్, ఫీల్డ్ టెక్నీషియన్, హోమ్ అప్లయన్సెస్, రూమ్ అటెండెంట్, టూరిజం అండ్ హాస్పటలిటీ మరియు హోటల్ మేనేజ్ మెంట్ కోర్సులపైన 3 నెలల పాటు ప్రాక్టికల్స్ నిర్వహించి ఉద్యోగ అవకశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మొదటి విడుత ఆరు వందల మందికి శిక్షణను ఇవవ్వనున్నామని అన్నారు. శిక్షణ కేంద్రాన్ని నిరుద్యోగ యువతి , యువకులకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

అంతకుముందు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హజరైన ఎం .పి కంబంపాటి హరిబాబు, ఉత్తర నియాజక వర్గం ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కేంద్రాన్ని ప్రారంబించారు. అనంతరం శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.

కార్యక్రమంలో సి.ఎ , ఈ .డి.యు స్కిల్స్ ప్రైవేటు లిమిటెడ్ సెంటర్ మేనెజర్ బాగిరాజు, వైస్ ప్రెసిడెంట్ సౌబిక్ జంద్రల్ మేనేజర్ సునీల్, అపరేటర్ మేనేజర్ రవి శంకర్, బిజేపి వార్డు అద్యక్షుడు కాళ్ళ ఆదిబాబు, పి.వి.ఎన్ రాజు, పెద్ద సంఖ్యలో ట్రయినింగ్ విద్యార్థులు పాల్గున్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com